Reg. No. 1118. 316046 విడి పత్రిక అణా 2.

తగ్గింపు ధరలు – గ్యారంటీ రంగులు
రు 25 నుండి రు 100 వరకు డిపాజిటు చెల్లించగల ఏజంట్లుకావలెను
40 + 60 నెం. 48" × 5 గజముల పీరెలు రు. 5—5—0
60 + 60 ,, 48" × 5 ,, ,, ,, 7—8—0
80 + 80 ,, 48" × 5 ,, ,, ,, 10—0—0
అన్నిరంగులలోను 5 గజ మొదలు 9 గజ వరకు సప్లయి చేయబడును. 25% అడ్వాన్సుతో ఆర్డర్లు పంపుడు.
Sree Krishna Weaving Factory, Kottar, Travancore.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO
VOL 31. ANDHRA PATRIKA, MADRAS, WEDNESDAY, 19-4-1944 No. 16

బాపాలాల్ అండ్ కో.,
వజ్రములు, ఆభరణములు, బంగారు, వెండి
సామానులకు నమ్మకమైన స్థలము.
రామకోటి బిల్డింగ్సు, - రత్నబజార్, పి. టి. మద్రాసు.

క్రైమియాలోని నాజీసేనలు టర్కీ చేరినవా?

రుమేనియాలో క్రమంతప్పకుండా రష్యాసేనల పురోగమనం

త్వరలోనే కిషినేవ్ పతనం

ఇస్తాంబుల్, ఏప్రిలు 17. సెబాస్టపోల్ నుండి జర్మను సైనికులు అనేకులు నావలలో టర్కీ కోస్తాలోని (నల్లసముద్రం) సామ్‌సాన్ రేవును చేరుకున్నట్లు ఇస్తాన్‌బుల్ వార్త.

రుమేనియారంగంలో క్రమంతప్పని కార్యక్రమం

రుమేనియా రంగంలో రష్యనలకార్యక్రమం, క్రమం తప్పక జరిగిపోతున్నది. నల్లసముద్రతీరం పొడవునా రుమేనియాలోకి రష్యనుసేనల గమనం అనుకున్నట్లే సాగిపోతున్నది.

కిషినెవ్ పతనం కనుచూపుమేరలో వున్నదన వచ్చును. ఇది జర్మనులకు గట్టి రక్షణ స్థావరం. దీని గనక రష్యనుల వశమైతే, గబగబ ఇక ముందుకు సోవియటు దళములు వెళ్లిపోవడానికి అత్యంతరం వుండదు. కిషినెవ్ పట్టణానికి ఎదురుగా, క్రిందుగా సోవియటు దళములు చర్యలు సాగిస్తున్నవి. ఆగ్నేయాన కిషినెవ్ పట్టణానికి తీసుకవెళ్లే టిగినా జంక్షనుకు 8 మైళ్లలోకి రష్యనుదళములు వచ్చివున్నవి.

రుమేనియాలో ముఖ్యమైన రైల్వే జంక్షను గలాట్జుపైన సోవియటు విమానాలు పెద్దదాడి జరిపినవి. గలాట్జు నదీతీరంలోని రేవుపట్టణం కూడాను.

సెబాస్టపూలు యుద్ధం

సెబాస్టపోల్ సంగ్రామం ఆరంభమై ఇది రెండవ రోజు. జర్మనులు రుమేనియనులు కోటబోసుండి ముట్టడిదారుల ప్రయత్నాలను తీవ్రంగా నిరోధిస్తున్నారు.

ఇక్కడి ఈ శత్రుసిరోధం రుమేనియా రక్షణకు సడుపాయం కల్గిస్తుందని శత్రువు తలంపు. ఉరుంచేత రష్యనులు అఖరు దెబ్బ తీయడానికి వీలు లేకుండా చేయడానికి, త్రోవలో ఎన్నెన్ని ఆటంకములు పడవేయగలరో అన్ని ఆటంకములను శత్రువు పడవేస్తూ వున్నాడు.

ఐనప్పటికి కోటలో శత్రుసైన్యముల స్థితి క్షీణిస్తూ వున్నది.

సోవియట్ సేనాని ఎరెమెంకో టాంకులను, కాల్బలములను ఆశ్విక దళములను వెంట తీసికొని సెబాస్టపోల్ దక్షిణ ద్వారాన్ని సమీపిస్తున్నాడు. ఈద్వారం వద్ద కొన్ని కొండ లున్నవి. ఈ కొండ కనుమలద్వారా సెబాస్టపోల్ లోకి ప్రవేశం గలదు.

సెబాస్టపోల్ అధీనం కావడానికి మరి రెండు తావులలో రష్యనులు దెబ్బతీయగలరు. ఉత్తరాన, ఈశాన్యాన యీ నగరంపై సోవియట్ సేనలు దుముకడానికి అవకాశం కద్దు

బహుశా రష్యనులు మూడుపైపులా ఉగ్బంధనప్రయత్నం చేస్తారు.

శత్రు మందుగుసులు

రష్యనులు రాగల త్రోవలలో మందుగుసులను ఇతర రహదారి ఆటంకాలను అనేకం శత్రువు చేర్చిపెట్టినాడు. కాని రష్యనులం పౌర్యశౌర్య ప్రాభవంచేత యీ అడ్డంకులను అతివేగం తొలగజేసుకొగలుగుతున్నారు యాల్టావద్ద మొన్నను అంతే జరిగింది

శత్రుసైనికులు చాలమంది పట్టుబడిపోతున్నారు. ఫిడోసియావద్ద 1,000 మంది రుమేనియనులు ఒక కట్టగా వచ్చి లొంగిపోయినారు.

జర్మను నౌకలు మునుపు

సెబాస్టపోల్ అభిముఖమై వెళ్లుతూవున్న శత్రు కౌన్వాయ్‌దళంలోని 1800 టన్నుల నౌక నొకదానిని, మరొక చిన్న జర్మనునౌకను సోవియటు నల్లసముద్ర నౌకాబలం ముంచింది.

అన్ని రంగములలోను కలిసి 60 జర్మను టాంకులు నాశనమైనవి 62 శత్రు విమానాలు కూలినవి

వాషింగటన్, ఏప్రిల్ 17.

అమెరికా విమానాలు ట్రక్ దీవుల సమూహంలో దుల్లాస్, ఫెఫాస్, మోక్ అను దీవులను నిన్న బాంబుచేసెను. పొనాపేమీద కూడా దాడిజరిగెను అని అడ్మిరలు నిమిట్జు ప్రకటన తెలుపుచున్నది. రాయిటర్.

ప్రేలుడు మంటలు

శుక్రవారంనాడు బొంబాయిలో జరిగిన గొప్ప ప్రేలుడు సందర్భమున వ్యాపించిన మంటల దృశ్యము (ఫైమ్సు ఆఫ్ ఇండియానుండి)

సింహళంలో మవుంటు బాటను

సింహళ సేనాని స్వాగతం

కొలంబో, ఏప్రిల్ 17:

లార్డ్ టూయీ మౌంట్‌బాటన్ నూతనంగా నిర్మించుకున్నతమ ప్రధానకార్యాలయానికి చేంచేశారు. జపానువారిపైన మిత్రబలాలు కొనసాగించబోతున్న సంరంభాని కంతకూ వీరు నాయకత్వం వహిస్తున్నారు. ఏప్రిల్ 15 తేది మధ్యాహ్నానికి, విమానంలో వీరు సిలోను చేరుకున్నారు.

సింహళ సర్వసేనాని సర్ జాఫ్రిలేటన్. తూర్పు నౌకాదళాధిపతి అడ్మిరల్ సామర్‌విల్లీ, విమాన దళాధిపతి డర్‌స్టన్ మొదలైన ప్రధానాధికారులు యావన్మంది మౌంటుబాటన్ గారికి స్వాగత మిచ్చారు.

ఢిల్లీనుంచి సింహళానికి చరిత్రాత్మకమైన ప్రయాణంచేసి, మౌంటుబాటన్ ప్రభు కొంత డస్సివున్నా, మహాధైర్యంగా కనుపించాడు. వీరి విమానంవెంట ఆరు ఫైటరువిమానాలు కాపుదల కొస్తూవచ్చినవి.

సింహళ సేనాని స్వాగతం

'జపానుపైన సమగ్రమైన దెబ్బతీసే ప్రయత్నంలో ఆసియా ఆగ్నేయదళాధిపత్యంయొక్క ప్రధాన కార్యాలయం సింహళానికి మార్చబడటం అన్నది మరొక ప్రధానఘట్టము. ఇది మనకందరకు ప్రోత్సాహజనకమన్న మాట నిస్సంశయము. కాని, ఓర్పులేమికిగాని, అతి సాహసానికి గాని మనం గురికారాదు.' అని సింహళ సేనాని సర్ జాఫ్రిగారి వుదయం పత్రికా ప్రతినిధులసభలో చెప్పారు.

మౌంటు బాటన్ ప్రభువు తన కార్యాలయాన్ని చివరకు శత్రువులనుండి జయించిన దేశంలోకి మార్చటం తథ్యం. కాని, అంతవరకు సింహళం ప్రపంచదృష్టిని ఆకర్షించి తీరుతుంది. ఇప్పట్లున సింహళం తన శాయశక్తులా యుద్ధప్రయత్నాలకు తోడ్పడవలసి వున్నది.

సర్ జాఫ్రిగారింకా ఇలా అన్నారు.– "రెండు సంవత్సరాలక్రిందట జపానువారు కొలంబోమీదకూ, త్రింకోమలీ మీదకూ, విమానదాడులు చేశారు. వీటిని మనం మరవము. జపానువారి విజృంభణను మొట్టమొదట అరికట్టింది సింహళమే జపానుపై మిత్రబలాల తిరుగుదాడులకు అట్టిసింహళ మేస్థావరంఅవటం సమంజసం.

మార్పులు లేవు

మౌంట్‌బాటన్ ఆగమనంవల్ల సింహళంలో ప్రస్తుత మున్న సైనిక పరిపాలనా కార్యవర్గాలలో మార్పేమీ జరగదు. ఆసియా రంగంలో సమర సంరంభం యావత్తూ మౌంట్ బాటన్ ప్రభువు నాయకత్వంకిందనే జరుగుతుంది. సింహళంయొక్క యుద్ధప్రయత్నాలకూ సంరక్షణకూ సింహళ గవర్నరుగారూ నేనూ బాధ్యులంగా వుంటాము. ఇదివరకటంటే కూడా యుద్ధప్రయత్నంలో

2 పేజీ చూడుడు

భారత నాయకుల విడుదల

లండనుసభలో తీర్మానాలు

లండను, ఏప్రిలు 17:

శత్రువును ప్రతిఘటించేందుకు రక్షణ సన్నాహాలు సమయమై ప్రజలను అభిముఖులుగా చేయుటకు భారతజాతీయనాయకులే సమర్థులనియు, వెంటనే భారతరాజకీయ నాయకులను విడుదలచేసి జాతీయప్రభుత్వము నెలకొల్పుట అవసరమనియు, తూర్పులండనులో భారతీయ కార్మికుల సభలో ఒక తీర్మానం సోమవారంనాడు గావింపబడెను. ఇండియా లీగువారు యీ సభను సమావేశపరచిరి. 200 మంది హాజరైరి. పార్లమెంటులో కార్మికపక్షాధ్యక్షుడు రెజినాల్డు సోరెన్సన్, ఇండియా లీగు కార్యదర్శి శ్రీ కృష్ణమీనన్ మున్నగువారు ఉపన్యసించిరి. రాయిటరు

రోమును జర్మనులు ఖాళీచేస్తారా?

లండన్, ఏప్రిల్ 17 జర్మను ఆధీనమున నున్న రోమురేడియో నేడిట్లు ప్రకటించెను:—ప్రజలను డిస్తరమునకు పంపే ఏర్పాట్లు జరుగగలవు. రోమును వదిలిపోదలచు సైనికులు, యింకా తదితరులు ప్యాలాడెల్ ఎస్ట్రాలో గల నగర కార్యాలయమునుండి వివరాలు పొందవచ్చును.

ట్రాన్సుపోర్టు కమిషనరు గావించిన యీ ప్రకటనకు మరే కారణాలుగాని వివరాలు గాని తెలుపబడిలేదని రాయిటరు తెలుపుచున్నారు. రాయిటరు

సముద్రాంతర భారతీయ సంఘాల ఫెడరేషను

కృష్ణమీనన్‌గారిసమర్థన

లండను, ఏప్రిలు 17:

సముద్రాంతర రాజ్యభాగాలలోవున్న భారతీయుల సంఘాలన్నిటినీ కలిపి ఒక ఫెడరేషన్‌గా ఏర్పాటుచేయాలనీ, ఈ ఫెడరేషనుకు న్యూఢిల్లీలో కార్యాలయాన్ని స్థాపించాలనీ సింహళద్వీప భారత కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ చేసిన సూచన మంచిదేనని లండన్‌లోని ఇండియాలీగ్ కార్యదర్శి కృష్ణమీనన్ గారు తెలియజేస్తున్నారు. ఈ ఫెడరేషనులో చేరవలసిందని తమ సంస్థకు ఏవిధమైన ఆహ్వానంరాలేదనీ, భారతదేశంలోని వారు ఇట్టి సంస్థను స్థాపించడానికి సుముఖభావాన్ని కనబరిచినట్లయితే అందరూ హర్షిస్తారనీ కూడా కృష్ణ మీనన్ గారు ప్రకటిస్తున్నారు.

మహాత్మాగాంధీ కారాగారానికి వెలుపల వున్నట్లయితే, ఈ ఫెడరేషన్ స్థాపనను ఆశీర్వదించి వుండేవాడని కూడా కృష్ణమీనన్ గారు తెలుపుతున్నారు. బ్రిటిషు బలసరాజ్యాలలోను, ప్రొటెక్టరేట్ రాజ్యాలలోనూ వున్న భారతీయులకు, ఇట్టి సంస్థను స్థాపించడంవల్ల విశేష ప్రయోజనం చేకూరగలదనీ, ఇండియాలీగ్ ఈ ఫెడరేషన్‌తో హృదయపూర్వకంగా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూ, బ్రిటిషు ప్రజలకు వివిధసమస్యల వాస్తవ పరిస్థితి తెలియచేస్తూ, అవసరమైన పార్లమెంటరీ చర్యకు తీసుకోడానికి కృషిచేస్తుందనికృష్ణ మీనన్ గారు తెలుపుచున్నారు.

దేశీయులు కానివారిపై ఆంక్ష

తూ. ఆ. నిబంధనలు: భారతీయుని ఆక్షేపణ

నైరోబి, ఏప్రిల్ 17:

తగినంత ఆహారము నివాసగృహములు లేవనేమిషతో, యుద్ధపర్యంతమూ టాంగనీకాలో వలె తూర్పు ఆఫ్రికాలో కూడా దేశీయులు కానట్టి వారిపై ఆంక్ష విధింపబడుట గూర్చి తూర్పు ఆఫ్రికా యందలి భారతీయులు విశేషముగా కలవరపడి అట్టి నిర్బంధములపట్ల అసమ్మతి తెలిపియున్నారు.

ఈ నిర్బంధాలను వెంటనే తొలగించాలని ప్రభుత్వమును కోరుతూ తూర్పు ఆఫ్రికా భారతీయులు ఒక ప్రత్యేక సమావేశంలో తీర్మానం గావించారు. వారి అభిప్రాయాలను తెలుపుటకు అధికారుల కడకు ఒక రాయబారం కూడా వెళ్లాలని తీర్మానింపబడెను.

గుంటూరు స్త్రీల కళాశాల

పాలకవర్గానికి మునిసిపలు ప్రతినిధుల ఎన్నిక

గుంటూరు, ఏప్రిల్ 16:—

నిన్నసాయంకాలము గుంటూరు పురపాలకసంఘపు అత్యంతావసరసమావేశము శ్రీయుత పొత్తూరి వెంకటప్పయ్యపంతులు, డెలిగేటు చైర్మన్‌గారి అధ్యక్షతక్రింద జరుపబడెను. శ్రీయుత సంజీవరెడ్డిగారు, కొత్త కమిషనరుగారు సభకు హాజరయ్యారు.

గుంటూరు పురపాలక సంఘాధ్యక్షులు రావి బి తెల్లాకుల జాలయ్యగారు, అధ్యక్షపీఠము అలంకరించకపోయినను, యితర సభ్యులవలె హాజరయ్యారు.

లేడీ హోపు మ్యునిసిపల్ కళాశాల "పరిపాలకవర్గము" కనీసము సంవత్సరమునకు నాలుగుసార్లు సమావేశము కావాలేయని తీర్మానింపబడెను.

పురపాలకసంఘమునుండి యీ క్రింది సభ్యులు "పాలకవర్గము" నకు ఎన్నికయ్యారు. (1) పి. శేషతల్పశాయి, (2) పొత్తూరి వెంకటప్పయ్యపంతులు, (3) శంకా ఘన్నచంద్రరావు, (4) పి. శివయ్య (5) షేకుహుసేను (6) మహమ్మద్ మస్తాన్ (7) యస్. రత్నయ్య (8) పి. సుబ్బయ్య (9) జేమ్సు సుందరం (10) శ్రీమతి వెంకటమాంబ.

శ్రీ రావి బి తెల్లాకుల జాలయ్యగారు పురపాలకసంఘ అధ్యక్షులు గనుక అధికారరీత్యా ఈ పాలకవర్గమునకు సభ్యుడుగా నియమింపబడికి.

దాతల తరుపున శ్రీయుత కే. గోపాలరావు, (పుర సభ్యుడు) పాలకవర్గపు సభ్యుడుగా ఎన్నుకోబడ్డారు.

ఆంధ్రవిశ్వ విద్యాలయపు ఉపాధ్యక్షులు తమ ఉత్తరములలో సూచించిన మార్పులను సభవారు అంగీకరించారు.

ఈ కళాశాల జూలై (1944) లో ప్రారంభింపబడును. (స్వ. వి)

మార్షలు బొడోగ్లియో ప్రభుత్వ రాజీనామా

నూతనమంత్రివర్గాన్ని బడోగ్లియో ఏర్పరచును

నేపుల్సు, ఏప్రిలు 17: మార్షలు బొడోగ్లియోగారు తనమంత్రివర్గపు రాజీనామాను ఇటలీరాజు విక్టరు ఇమాన్యుఅల్‌గారికి యీవాళ ఉదయం అందజేసిరి.

ఈ సంగతి అధికారరీత్యా యింకా ధృవపడకపోయినప్పటికి కొత్తమంత్రివర్గమును స్థాపింప మని ఇటలీరాజు అతనినే కోరెనని తెలుస్తున్నది.

ఫాసిస్టు వ్యతిరేక ప్రభుత్వం

ఇటలీలో బడోలియోయొక్క కొత్త మంత్రివర్గమున ఫాసిస్టు ప్రతికూలముగా నుండువారిని ప్రజాస్వామ్య పద్ధతులపట్ల అభిమానులను చేర్చించుటకు పూనవలెనని సోవియటు విదేశవ్యవహారాల వైస్ కమిసార్ యం. అండ్రీ విషిన్‌స్కీగారు సోవియటు ప్రభుత్వం తరపున బ్రిటిషు అమెరికా ప్రభుత్వములకు తెలిపారు. రాయిటరు.

జపాను రహదారి వంతెన విధ్వంసము

పాలెలు - టామూ రోడులో శత్రువు ఒత్తిడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:—

ఇంఫాల్ రంగంలో కాధారు 30 మైళ్ల వాయవ్యాన ఒక జపాను రహదారి వంతెనను మిత్రసైనికదళములు ఎగరగొట్టి ముఖ్యమైన ఒక శత్రు సప్లయి మార్గాన్ని భగ్నం జేసినవి.

శత్రువు ఒత్తిడి

పాలెల్-టామూ రస్తాలో ఫిరంగిబలంతోడ్పాటుతో శత్రుదళముల ఒత్తిడికొంత హెచ్చింది.

కొహిమాకు 4 మైళ్లు ఉత్తరాన జపానదళాలు రహదారులలో పడవేసిన ఆటంకాలను బ్రిటిషు టాంకుదళములు, కాల్బలదళములు తీసి ఎసినవనీ, అన్నితంగములలో మిత్రబలములు గస్తీచర్యలు జరుపుతున్నవనీ, మిత్రబల రహదారులకు శత్రువు కల్పించగల అడ్డంకులన్నీ కొహిమాలో కల్పించిన అడ్డంకుల చుంపమే అవుతవనీ దిమాపూరునుండి ఆర్మీ అజ్జ్వల్ తెలియజేస్తున్నాడు.

హెరుగ్రామానికి దక్షిణాన, రస్తాలైలు ఆటంకం శత్రువు కల్పించిన తావున యుద్ధం జరుగుతున్నది.

ఇంఫాల్ ఈశాన్యాన మిత్రబల స్థావరములు చుట్టుపక్కల కొండలలో అభివృద్ధి చెందినవి. నిన్నపట్టుకున్న గట్టావద్ద శత్రుసైనికులను మిత్రదళములు చుట్టుముట్టి వేస్తున్నవి.

కొహిమాకు తూర్పున 48 మైళ్లలోని జెస్సామికుగ్రామంవద్ద సంరక్షణను నేర్పుతో సాగించిన అస్సాం రెజిమెంటో అభినందింపదగినదని అధికారులు తెలియజేస్తున్నారు. జెస్సామికు అస్సాంసరిహద్దులో వున్నది.

టిడ్డిరోడ్ సమీపంలో శత్రుదళములతో మిత్రగస్తీదళములకు కొంతసంఘర్షణ జరిగింది. బిషెన్‌పూరు ప్రాంతంలో కూడా ఒక చిన్నసంఘర్షణ జరిగింది.

నాగకొండలప్రాంతంలో

నాగకొండలప్రాంతంలో దట్టమయిన అడవులలో కూలిపడివున్న రెండు శత్రు విమానాలను నాగజాతివారు కనిపెట్టినారు. అవి అమెరికనువైమానికులు లెడో రోడ్‌పైని సంఘర్షణలలో పడగొట్టినవి అయివుండవచ్చును.

మధ్య బర్మా

మధ్యబర్మారంగంలో స్పెషల్ చిండిత్ సైన్యం శత్రుసప్లయి మార్గాలపై విధ్వంసకచర్యలు జరుపుతున్నవి.

ఆరకాన్ రంగంలో బుథిడాంగుకు పశ్చిమాన ఒక శత్రుప్రదేశాన్ని జయప్రదంగా అధీనం చేసుకున్న సందర్భంలో కలిగింది.

కొత్తగా మిత్రదళముల వశమైన ప్రదేశములకు సమాపాన శత్రుదళములు కొన్ని అక్కడక్కడ దాడిచేయవచ్చినవి కాని, శత్రువు పెద్దఎత్తున ఎదురుదెబ్బకొట్టలేదు.

కలాడాన్ లోయలో గస్తీచర్యలు జరుగుతున్నవి. కలాడాన్ గ్రామానికి ఈశాన్యాన కొన్నిసంఘర్షణలు జరిగినవి.

కొహిమా-దిమాపూర్ రోడ్‌లో శత్రు నిశ్శేషం చేయదలపెట్టిన మిత్రదళముల ప్రయత్నం జయప్రదంగా కొనసాగుతున్నది. కొన్ని ముఖ్యమైన స్థావరములు కొత్తగా వాటి అధీనమైనవి. ఇక్కడి చర్యలలో శత్రువుల నష్టములు చాల అధికంగా వుంటున్నవి.

కొహిమాకు ఈశాన్యాన 20 మైళ్ల దూరంలోని కొండప్రాంతంలో ఒకేచిన్న శత్రు బలగానికి మిత్రదళములకు సంఘర్షణ జరిగింది.

రంగూన్‌పై అమెరికన్ విమానాలు పడవలేదీ జరిపిన దాడిలో మూడు శత్రు విమానాలు నాశనమైనవని తెలుస్తున్నది.

మొగాంగ్ ప్రాంతంలోని శత్రుస్థావరములపై యథావిధిగా విధ్వంసక చర్యలు జరిగినవి.

వివిధరంగాలలో జర్మన్ సైనికబలం 20ల. హెచ్చింది

రెండవరంగప్రతిఘటనకుప్రత్యేకదళాలఏర్పాటు

లండన్, ఏప్రిలు 17: యుద్ధం ప్రారంభమై ఐదుసంవత్సరాలు పూర్తికావస్తున్నప్పటికీ, జర్మనీకి ప్రస్తుతం 55,00,000 మంది సైనికులు వున్నారని కొత్త అంచనావల్ల తెలుస్తున్నట్లు రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

యుద్ధం ప్రారంభమైనప్పుడు, జర్మనీకి సైనికబలం 50,00,000 వుండేదనీ, అది ఇటీవల 73,00,000 వరకు హెచ్చిందనీకూడా తెలుస్తున్నది. గత అక్టోబరునెలలోకంటే ఇప్పుడు వివిధయుద్ధరంగాలలో దాదాపు 20 లక్షలమంది జర్మన్ సైనికులు ఎక్కువగా వుంచబడినారు. ఈ అదనపు 20 లక్షలమంది సైనికులలో సగానికిపైగా రష్యనురంగంలోనే పోరాడుతున్నారు. యుద్ధరంగానికి పోవడానికి సిద్ధంగావున్న జర్మనుసైనికబలం మొత్తంలో నూటికి పదివంతులకు తక్కువగాకుండా డెన్మార్కు ఉత్తరాగ్రం మొదలు బిస్కే అఖాతంవరకు (మిత్రసేనలు రెండవరంగాన్ని ప్రారంభించేతోస్తా ఇది) సమాయత్తపరచబడినవి. ఈతోస్తాపొడవు 1800 మైళ్లు.

ఫ్రాన్సు, బెల్జియం, హాలెండు, డెన్మార్కు పశ్చిమతోస్తా పొడుగునా జర్మనులు 5,80,000 మ, 7,95,000 మ మధ్యమసైనిక బలాన్ని ఏర్పాటు చేశారు. ఫ్రెంచివారినీ, డచ్చివారినీ, బెల్జియనులను, డేనిష్‌వారినీ కలిపి 139 దేశరక్షణ పటాలాలను కూడా నాజీలు నిర్మించగలిగారు. నార్వేలో 15 సైనికదళాలు, పోలెండులో 9 దళాలు, జర్మనీలో 5 దళాలు, బాల్కన్ రాజ్యాలలో 16 దళాలు, ఇటలీలో 22 దళాలు తయారై వున్నవి. ఇవన్నీ ఇలా వుండగా జర్మనీకి 6,70,000 మ, 11,10,000 మ మధ్య రిజర్వు సైనికబలం కూడా వున్నది.

రాష్ట్రశాసనసభకు ఎన్నికలు జరుగవలెను

నం॥ రా॥ శాసనసభ మస్లిలీగు పక్షం తీర్మానము

బొంబాయి, ఏప్రిల్ 17:

నేడు సంయుక్తరాష్ట్ర ముసిలిము లీగు శాసనసభా పక్షము, తమనాయకుడైన చౌదరి ఖాలీకజ్జామన్‌గారి అధ్యక్షతన సమావేశమైనది. 93 సెక్షను క్రింది ఏర్పడిన అడ్వయిజరుల ప్రభుత్వము రాష్ట్రమునకు, ముస్లిములకు నష్టదాయకమైనదనుచూ, రాష్ట్రశాసనసభకు ఎన్నికలు జరుపవలెనని ప్రభుత్వమును కోరుచూ తీర్మానించెను.

శాసనసభయందున్న ముసిలిముసభ్యులందరు మూడుమాసములలోగా లీగుపార్టీలో చేరవలెననియూ, అలా కనుక చేరకపోయినట్లయిన, ముందు జరుగబోయేఎన్నికలలో లీగు పేర నిలువటానికి వీలుకాదనీ హెచ్చరించుచు తీర్మానించిరి.

ఉద్యోగములలో మహమ్మదీయులకు స్థానము లిచ్చువిషయమున సుప్రీం ప్రభుత్వము తమ ప్రస్తుతవైఖరి మార్చుకొనవలెననీ కంట్రోలు రుకోణముల సంఖ్యలోసవ్యాపారమునకు పరిమితులలోనూ మహమ్మదీయులకు క్రమభాగం ఉండవలెనని తీర్మానించిరి. అ. ప్రె.

ఇతర రాజకీయవర్గాలతో సంప్రతింప అవకాశం

కాంగ్రెసు నాయకులకు కలుగచేయవలెను

లండన్‌లోని "ఇండియా లీగ్" హెచ్చరిక

లండను, ఏప్రిలు 17:

భారత రాజకీయ ఖయిదీలను విడుదలచేయడం అవసరమని హెచ్చరికచేస్తూ "ఇండియాలీగ్" ఈ క్రింది ప్రకటనను చేసింది:

"కారాగార బద్ధులైవున్న భారతరాజకీయ నాయకులు ప్రస్తుత పరిస్థితినిగురించి ఇతర రాజకీయవర్గాల వారితో సమాలోచనలు జరపడానికీ, భారత ప్రజాభిప్రాయమన్నదకు ప్రాతిమయే సంయుక్తవర్గం ద్వారా పరిపాలనాధ్వర్యం వహించేటందుకు వీలుగా ఒక విధానాన్ని నిర్ణయించడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వాలి."

శ్రీ నాగిన్‌దాస్ మాస్టర్ విడుదల

బొంబాయి, ఏప్రిల్ 17:

బొంబాయి రాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ నాగిన్‌దాస్ టి. మాస్టర్‌గారిని ప్రభుత్వంవారు జైలునుంచి విడుదల చేసినట్లు తెలుస్తున్నది. నిర్బంధంలో వుండగనే వీరి మధ్య బొంబాయి కార్పొరేషనుకు మేయరుగా ఎన్నుకోబడినారు.

హిమాలయపు ఒక మూలిక

మూలవ్యాధికి విద్యౌషధము, 8-5-41 హైదరాబాదు నాకు సేవించిన వాడుము. డాక్టరులు ఇంగ్లీషులో ప్రాయవలెను. శ్రీ సిద్ధదాదా సేవాశ్రమ, నాగోల్.

"ఆంధ్ర మహిళ"

స్త్రీల సమస్యలను వ్యవహరించు తెలుగు పక్షపత్రిక

శ్రీమతి దుర్గాబాయి యం. ఎ. బి. యల్. గారు సంపాదకురాలు. డైరెక్టరు (మదరాసు) లోని ఆంధ్ర మహిళాసదనవారి అధికార పత్రికగా వెలువడును. చందా సంవత్సరమునకు 1 రూపాయి సం॥ చందా రు 10 అర్థ సం॥ రు 5-8-0 చందాదారులుగా చేరి పోషింపుడు

ప్రకటన

మల్లాడి సత్యలింగం నాయకరుగారి

చారిటీసుకు కాకినాడతాలూకా పత్తిల రామేశ్వరం (అచ్యుతాపురత్రయం) గ్రామంలో గల సుమారు ఎ 100-83 ట్లు జమీందారి జిరాయితి భూమియున్న కాకినాడ కాపరస్తులు వక్కలంక సుబ్బారావుగారికి యింకను 12 సంవత్సరములు జరుగవలసి వున్న కవులు మరుసు లోబరచి శాశ్వతి కవులుకుగాని, క్రయముసగాని యిచ్చుటకున్ను సదరు చారిటీసు ట్రస్టీలు నిర్ణయించినారు. ఈ హక్కులకు సంబంధించినయావత్తు వివరములు కాకినాడ జగన్నాథపురంలో మా ఆఫీసులో తెలియగలవు గాన యీ భూములను విక్రయముసుగాని శాశ్వత కవులుకుగాని పైకవుల్లు భాగ్యతలకు లోబడి తీసుకో గోరువారు వారి వారి పరతులను తే 23-4-1944 లోగా యీ దిగువ యడ్రసుకు సీల్డు కవర్లలో టెండర్లు యివ్వగోరుచు మైకడ.

జగన్నాథపురం కాకినాడ 12-4-1944 | పట్టమట్ట శేషగిరి రావు, మేనేజరు.

మీరు వాడినారా?

—"కావలి బ్రదర్సు"—

పెనసళ్లు

(వివిధరకములు)

మితవ్యయమునకు, సులువుగా గ్రాయుటకు శ్రేష్ఠమైనవి

దాని వ్యాపారస్తులు మరియు ఎజెంటులు ప్రయత్నము

KAVALI BROS., GUDUR (NL)

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీల్డువేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీసీల్డు కవరుసహా పంపుటకు రు 1/12/- సం॥ర ఫలితం నెలలవారీ రు 2.

పండిత సేమాని సోమేశం కర్మ, కాకినాడ.

కాంతరిడైన్

తలనూనె

శ్రేష్ఠమయిన తలనూనె

తుంపరి. వెంట్రుకలు నున్నబడును. అకాల మరో నెరయుట మొదలగు వెంట్రుకల యొక్కయు తలచర్మముయొక్కయు వ్యాధులను పోగొట్టుటలో అమోఘమైనవి.

BENGAL CHEMICAL
CALCUTTA :: BOMBAY

ప్రధాన యేజంట్లు:

ఎన్. జేశాయ్ గాంధీ & కో,

11, బండరు వీధి.

కాస్మిక్ అన్నిధరలకు

4-0 మాత్రలపెట్టె 1-2-0

శాంపిల్ పాకెట్ 0-1-0

నిర్భయముగా వాడవచ్చును

ఫైస్టు, ఫ్రావెంగు, మద్రాసు, తమిళనాడు, చిత్తూరు, అరుణాచలాశ్రమ విధి

త్రివికేక్

గంటల పంచాంగం

తారణ సం॥ చైత్ర బ॥ ఏకాదశి 1944 సం॥ ఏప్రిల్ 19 బుధవారం బు॥ ఏ ప 12-17 శ॥ ప 3 31 వర్జ్యం రా 9-27 మొ 10-56 వ.

బహుళ ద్వాదశి ఏప్రిల్ 20 గురువారం సూ॥ ద్వా ప 9-45 పూ॥ శ్రా ప 1-43 వర్జ్యం రా 10 45 మొ 12 15 వ.



ఆంధ్రపత్రిక

తారణ సం॥ చైత్ర బ॥ ఏకాదశి బుధవారము

ఆసియా యుద్ధకార్యాలయం

ఐరోపాలో సంగ్రామఫలితం తేలిన తరువాతగాని, ఆసియా రంగాలలో జపానుకు, మిత్రమండలి కత్తి పదునును పూర్తిగ రుచిచూప దలంపలేదని, ఆంగ్లో-అమెరికను నాయకులు మొదటి నుండియు దెలుపుచునే యుండిరి. ఐరోపాలో, నాజీనిపాహము లన్ని రంగములందును నిరంతర పరాజయములకు గురి యగుచున్నను, నాజీసైనిక యంత్ర మింకను, శిథిలమూ గాలేదు. సంగ్రామారంభము కంటె జర్మనీ కిపుడు సైనిక బలమెంతయు హెచ్చిన దని మిత్రనాయకులే అంగీకరించుచుండిరి. అయినను, బ్రిటను - అమెరికా ప్రభుత్వములు ఐరోపాయుద్ధమున నిమగ్నమైయున్నంతమాత్రమున, ప్రాచ్యరంగముల విస్మరింపలేదు. బ్రిటిషు - అమెరికను ప్రభుత్వములు రెండును గూడ తమకున్న బలములయందు దన్నవగు భాగమును, ప్రాచ్యరంగముల యందు జపానుపై సమీకరించి దెబ్బలు దీయుచునే యున్నది.

వీనిలో పసిఫిక్ రంగములయందు, అమెరికను నౌకావిమానబలముల సాహసచర్యలు జపాననాయకులకు చాల దిగులు గల్గించుచుండవలెను. ఈ ఘర్షణలలో, పసిఫిక్ రంగమున జపాను ఆధిపత్యమునకు వెలుపలి రక్షణప్రాకారములని చెప్పదగు సాలమన్ దీవులను అస్మిరాలిటీ, మార్షలు దీవులలో చాలభాగమును అమెరికను బలములు ఆక్రమించుకొనినవి. వాని పురోగమనమును నిరోధించుటకు జపానునౌకాదళముగాని, విమానదళముగాని, బహిరంగముగ వెలుపలికి వచ్చి కొనుటకు సాహసించుటలేదు. పరిణత మగుతమ నౌకా విమానబలముల, తుది సంగ్రామమునం దుపయోగించుకొనుటకుగాను పొదుపుగ రక్షించుకొను తలంపుతో జపాను సైనికనాయకు లిట్టిపద్ధతిని అనుసరించియుండవచ్చును. లేక అమెరికను బలములను లోనికి ఆకర్షించి అసంఖ్యాకము లగు నష్టటి దీవుల రక్షణకుగాను చెదరిపోవు నటులొనర్చుటు మని తలచి దీనిని గూడ ఒక విధమగు వ్యూహముగ నుపయోగించుకొని యుండవచ్చును. జపాను వైఖరికి వీనిలో ఏది కారణమైనను గూడ అమెరికను బలములు ఫిలిప్పైన్, తూర్పు ఇండియా దీవుల సమీపించుటతో జపాననస్థితి విషమ మగుచున్న దని అంగీకరించక తప్పదు.

కాని, పసిఫిక్ రంగములయందలి పరాజయములు జపాను సేనానుల దుడుకుతనము నే మాత్రము తగ్గించినటుల లేదు. పసిఫిక్ దీవుల లోనికి చొచ్చుకొని వచ్చుచున్న అమెరికన్ నౌకావిమానదళములు కొలదికాలములో చైనా సముద్ర ప్రాంతములప్రవేశింపగల్గినయెడల, జపానుకును,- జపాను గత రెండు వత్సరములలో స్వాధీనమొనర్చుకొనియున్న మలయా బర్మా మొదగుల ప్రాంతములకును గల రహదారికి ప్రమాదము గల్గును. అందుచే, ఆ ప్రాంతమునందు జపాను సేనానులు కొత్తయుద్ధములు దలపెట్టక, ఇపు డున్న దానిని రక్షించుకొనుటతో తృప్తిపడి యూరకొని యుండవలసినది. కాని అటులు గాక, జపాను సేనానులు అదను చూచుకొని, ఆసియారంగములలో కొత్త దండయాత్రల గూడ దలపెట్టుటకు సంశయించుట లేదు. అస్సాముమీదుగా, ఇండియాపై జపాను సేనలిపుడు సాగిచుచున్న సంరంభమునకంటె నిందుకు మరియొక నిదర్శన మక్కర లేదు.

ఆసియా రంగములయందలి మిత్రబలములకు సర్వసేనానియగు మౌంటుబెటన్ ప్రభువు తన కార్యాలయము నీ సమయమున ఢిల్లీనుండి సింహళమునకు మార్చుకొనుటయందు, ప్రత్యేక వ్యూహమెద్దియు నుండ దని యెవరును తలంపజాలరు. సీహళము భారత సముద్ర ప్రాంతములలో మిత్ర నౌకాదళములకు ప్రధాన కేంద్రము. బంగాళా ఖాతము నందును హిందూమహాసముద్రప్రాంతముల యందును నౌకాసంగ్రామముల నడిపించుటకును, జావా మొదలగు తూర్పు ఇండియా దీవులపై దండయాత్రల సాగించుటకును ఇంతకంటె ననుకూలమగు కేంద్రస్థాన మింకొకటి లేదు. తూర్పున పసిఫిక్ ప్రాంతము నుండి అమెరికను నౌకాబలమును, పడమట సింహళమునుండి బ్రిటిషు నౌకాబలములను ఒక్కమారు విజృంభించుచో, మలయా,తూర్పు ఇండియా దీవులయందలి జపాను స్థితి అడకత్తెరలో చిక్కిన పోకచలె నగునను మాట నిజమే. కాని బ్రిటనును, అమెరికాయును గూడ తమ నౌకాబలములయం దధికభాగము నీరంగములకు పంపుటకు సిద్ధపడినగాని ఇది సాధ్యముగాదు. ఐరోపాయందు రెండవ రంగము నింకను ప్రారంభింపవలసి యున్న ప్రస్తుత సమయమున బ్రిటను - అమెరికా లిట్టి బలముల నిచటికి పంపగల్గునా?

ఈ లోపున, జపానీయులు, అస్సాంరంగమున తమ బలముల నధిక మొనర్చి, ఇపుడచట సాగుచున్న పోరాటములనే ఇండియాపై పెద్ద పెట్టున దండయాత్రగ సాగించినయెడల, అస్సాం-బెంగాలు ప్రాంతములు పెద్ద యుద్ధరంగములుగ మారవచ్చును. సింహళముకంటె ఢిల్లీయే ఈరంగములకు సమీపము. అందుచే మిత్రసైనిక ప్రధాన కార్యాలయమును ఢిల్లీనుండి సింహళమునకు మార్చుట విచిత్రముగ గనుపింపక మానదు. బర్మా - ఇండియా సరిహద్దుల సంగ్రామం అంతలత్యపెట్టదగినది గాదని-బహుశా వీరు నిశ్చయించుకొనిరి గాబోలు!

అమెరికాఅధ్యక్షపదవి

జనరలుమెకార్థరువైఖరి

వైశాఖి పసిఫిక్, ఏప్రిలు 17:

అమెరికా అధ్యక్షపదవి ఎన్నికల పోటీ విషయమై జనరలు మెకార్థరుగారు తన అభిప్రాయమును యిలా తెలిపిరి:—"అపదవిని నేను ఏమాత్రం ఆపేక్షించలేదు. అందుకుగాను ప్రయత్నంకూడా చేయను." (రాయిటరు)

బొంబాయి ప్రేలుడు

336 మరణములు

పెరీఫెరీకి రాజప్రతినిధి విరాళము

బొంబాయి, ఏప్రిల్ 17:

ప్రభుత్వమువా రీక్రింది ప్రకటన గావించుచున్నారు:—

గత బుధవారం సుధ్యాహ్నము జరిగిన ప్రేలుడు, అగ్నిప్రమాదం మూలకంగా గాయపడిన 1793 మందికి బొంబాయినగర ఆసుపత్రులలో చికిత్స గావింపబడెను. వీరిలో 1040 మందికి స్వల్ప గాయములు తగిలెను. వీరికి చికిత్సచేసి యింటికి పంపివేసిరి. ఇంతవరకు చనిపోయినవారి మొత్తము 335. వీరిలో 86 మంది అసుపత్రిలో చనిపోయిరి. మంటలు పూర్తిగా స్వాధీనంలోనికి వచ్చినవి. కొన్నిభవనములు మాత్రము కుములుచున్నవి. ఇండ్లను గూడ గొట్టు దళములవారు సోమవారంనాడు మంగళవారంనాడు ఎడతెగకుండ పనిచేసి విస్తారముగా నష్టపడిన భవనములను సమగొట్టుచుండిరి. ప్రమాదం సంభవించిన ప్రాంతమును పర్యవేక్షించుచుండిరి.

ఏప్రిల్ 17 వ తేదీ సోమవారమునాడు పైనికటాంకులు బొంబాయిలేవుపట్ట విశ్రాంతి లేకుండ పనిచేసి అగ్నిప్రమాదము జరిగిన తావు చుట్టుపట్టియున్న దూలములను ఇసుకసామగ్రిని తీసివేయుచుండిరి.

పోర్టుట్రస్టు ఆఫీసర్ల మరణము

ప్రేలుడు మూలకముగా ఈ క్రింది బొంబాయి పోర్టుట్రస్టు ఆఫీసర్లు మరణించిరి:—లెఫ్టినెంటు కర్నల్ సాండర్ (డాక్సు రైల్వేల జాయింటు మేనేజరు) జాన్ నికోల్సన్ (డాక్ మాస్టరు) పి. సి. ఎ. మాక్లెన్సు (లేపు డెప్యుటీ మేనేజరు) పి. గర్ట్లీ (రైల్వేజ్ కోర్టు మాపరింటెండెంటు.)

అర్. పి. పాటిల్ (పోర్టు ఫైర్ స్టేషను ఆఫీసరు)

కర్నల్ జె. ఇ. జెయిమ్సుగారు, (అసిస్టెంటు రిక్రూటింగు ఆఫీసరు, ఢిల్లీ) ఈతడు మాకినాన్ మెకంజీ కంపెనీ ఉద్యోగి కూడను.

సామానులు ఎక్కడివక్కడి వదలివేయబడెను

మొదట ప్రేలుడుజరుగగానే ఆ ప్రాంతమునందలి ప్రజలు తమ సామానుల నన్నిటిని త్వరత్వరగా బండ్లలో వేసికొని వెళ్లిపోవుటకు సిద్ధపడినట్లు కనబడుచున్నది. కాని వారు వెళ్ళిపోవుటకు పూర్వమే రెండవ ప్రేలుడు జరిగెను. ప్రజలు ఎక్కడి బండ్లను ఎక్కడి సామానులను అక్కడనే వదలివేసి వెళ్లిపోయిరి, తర్వాత పరిస్థితులు అల్లకల్లోలంగ నుండినను సామానులు కాపలా లేకుండ వీధులలో పడియున్నను యింతవరకు ఒక్క చోరీకూడ జరుగలేదు.

సైకిల్లా-బిట్రోరియా ట్రామ్వేస్సుల మధ్య రాకపోకలు బందగుట చేత, తమ కార్యాలయములకు వెళ్లు చేనసవేలు ఉద్యోగియులు బి. బి. అండ్ సి. ఐ. సబర్బన్ రైలులోను, ట్రాములలోను, బస్సులలోను క్రిక్కిరిసియున్నారు. బస్సులు అగు ముఖ్యస్థలము లన్నిటియందును వందలకొలది ప్రజలు కాచుకొని యున్నారు.

పాఠశాలల మూత

రేపటినుండియు నగరమునందలి మునిసిపల్ పాఠశాలలన్నియు మూసివేయబడును. పాఠశాలలను తనిఖీచేసి, అవసరమగు మరమ్మత్తులు చేయవలసినదిగా నగర ఇంజనీరు కోరబడెను. ఇండ్లు లేకుండాపోయిన ఉపాధ్యాయులకు, నౌకర్లకు, బడిపిల్లలకు విశ్రాంతి కేంద్రముల చేర్పరుపవలసినదిగా మునిసిపల్ కమిషనరు కోరబడెను. మునిసిపల్ పాఠశాలల కమిటీ కార్యదర్శియగు శ్రీమతి కపిల కండ్వాలాకన్య ప్రమాదము జరిగిన స్థలమునకు వెళ్లియున్నారు. దాదాపు 50 పాఠశాలలు నష్టపడినవి. కొన్ని పాఠశాలలు పూర్తిగా తగులబడిపోయినవి. దాదాపు 200 నుండి 300 వరకు బడిపిల్లలకును, 6 గురు ఉపాధ్యాయులకును స్వల్ప గాయములు తగిలినవి. కాని కనబడలేదని ప్రకటింపబడిన 12 గురు బడిపిల్లలలో 4 మంది కనబడిరి. వారిని వారి తల్లిదండ్రులకప్పగ జేశారు.

బొంబాయిలో డా॥ అంబేడ్కరు

నగరములో ప్రేలుడు, అగ్నిప్రమాదములవల్ల నష్టపడిన ప్రాంతములను ఇండియాప్రభుత్వ కార్మిక శాఖ సభ్యులగు డా॥ అంబేడ్కరుగారు దర్శించి నష్టపడిన కార్మికజనము విషయమై విచారణ గావించిరి. ఆసుపత్రులకు గూడ అతడు వెళ్లి గాయపడిన చాలమంది తో మాట్లాడిరి.

పోర్టుట్రస్టులో పనులు నేడు మరల ప్రారంభిస్తునవి.

సహాయ కార్యములకు రాజప్రతినిధి విరాళము

బొంబాయి, ఏప్రిల్ 17:

నేటి సాయంకాలము బొంబాయి గవర్నరు సర్ కాతిదాస్ అస్కిరన్‌గారు తన భవనము సమావేశపరచి, నష్టపడినవారి సహాయార్థ మొక నిధిని ప్రారంభించిరి.

హిందుముస్లింతగాదా స్వార్థపరుల సృష్టి

జమైతుల్ ఉలేమా నాయకుల అభిప్రాయం

హైదరాబాద్, ఏప్రిల్ 17:

హైదరాబాద్ (సింధు)లోని సేవాశ్రమంవారిచ్చిన విందులో జమైతుల్ ఉలేమా నాయకులు పాల్గొన్నారు. విషిష్టదాను జగీతరాంగారు స్వాగతపత్రం సమర్పించారు. స్వాగతపత్రానికి సమాధానం చెప్పుచూ జమైతుల్ ఉలేమా మహాసభ అధ్యక్షుడు మౌలానా కరిమహమ్మద్ జైబ్‌గారు హిందూముస్లింతగాదా స్వార్థపరులు చేసిన సృష్టి అన్నారు. 'వెనకటివలెనే హిందువులూ మహమ్మదీయులూ ఈ దేశంలోనే వుంటి అన్నదమ్ములవలె నివసించేరోజులు గాను ఎదురుచూస్తున్నాము. స్వాధీనభారతవర్షంలో అది సాధ్యమౌతుంది' అన్నారు.

అ. భా. కాంగ్రెసు కమిటీ ద్రవ్యం

బొంబైతీర్పు

బొంబై, ఏప్రిల్ 17:

బ్రబాజ్ అండు కంపెనీవారిపద్ద డిపాజిట్ చేయబడిన రు 72,800 ల మొత్తమును ప్రభుత్వంవారు వశపరుచుకొనరాదంటూ, బ్రబాజ్ కంపెనీవారున్నూ, మరి ఇద్దరు పెటిషనరులున్నూ తెల్పిన దావాలో బొంబై స్మాల్ కాజ్ కోర్టు ఛీఫ్ జడ్జి నేడు తీర్పు చెప్పెను. ప్రభుత్వం వారు వశపరచుకొనవలదని దయ్యాలో ఇండియా కాంగ్రెసు కమిటీవారిది ఈ కాంగ్రెసు కమిటీ చట్టవిరుద్ధసంఘంగా ప్రకటించబడింది.

కాంగ్రెసు ప్రాథమిక సభ్యులుగా చెప్పకొనిన మిగతా పిటిషనరులు ఇద్దరున్నూ నష్టపడిన కక్షిదారులు కారని న్యాయస్థాన తీర్పు చెప్పెను.

కాసినోపోరాటం మందగించెను

ఆంజియోవద్ద మిత్రపక్షరాదళాల సంరంభం

లండను, ఏప్రిల్ 17:

ఇటలీలో ఆంజియో సముద్రాగ్రమువద్ద మిత్రపక్షరాదళాలవారు కడు ఉధృతంతో పోరాటం సాగించి నిన్నటిరోజున జర్మనుశ్రేణిలోకి చాలాదూరం చొచ్చుకొనిపోయి శత్రువును విశేషనష్టం కలిగించిరి. సిస్టెర్నాకు వైపుతిగా 2 మైళ్ల దూరమున ఒక శత్రుముందుగిడ్డంగిని ఒక మిత్రపక్షరాదళము తనులపెట్టెను. సెరిబో ఆల్టోవద్ద మిత్రపక్షరాదళాలు రెండు శత్రుస్థావరాలపై దెబ్బ తీసినవి.

కాసినోలో పోరాటం స్తబ్ధముగా నున్నది. ఇచ్చట ఉభయపక్షాల స్థావరాలలో ఎట్టి మార్పు జరుగలేదు. జర్మనులు మళ్లీ ఏడ్రియాటికు కోస్తా కరపత్రాలను పడవేసిరి. గారిగ్లియానో దిగువ భాగములో శత్రుసైనికుల సంరంభము కొంత ఎక్కువయ్యెను.

శత్రునష్టాలు

12 వారాల క్రితం ఆంజియో సముద్రాగ్రమున మిత్రసేనలు దిగినప్పటినుండి బ్రిటిష్ అమెరికనులు 200 జర్మను టాంకులను లేదా ఫిరంగులను ధ్వంసంచేసి దాదాపు 4000 ఖైదీలను పట్టుకొన్నవి. ఈ కాలములో 2472 శత్రువిమానాలు మిత్రశక్తులపైకి దాడి జరిపెను. వాటిలో 176 విమానాలను మిత్రశక్తులు పడగొట్టెను. బహుశా 117 శత్రువిమానాలు పోడైనవి. (రాయిటరు.)

ఈ నిధికి రాజప్రతినిధి 5 వేల రూపాయలు, బొంబాయిగవర్నరు 8 వేల రూపాయలు విరాళ మొసంగిరి.

ప్రేలుడువల్ల, అగ్ని ప్రమాదం వల్ల బొంబాయి ప్రజలకు కలిగిన నష్టనష్టములకు సంతాపము కలిబుచ్చుచు రాజప్రతినిధి పంపిన తంతిసారము షెరీఫుగారు సభవారికి చదివి వినిపించిరి.

నిధికి 6 లక్షల రూపాయలు చేరెను. దీనిలో ఒక లక్ష రూపాయలను రాయల్ చెస్టరన్ ఇండియా టర్ఫ్ క్లబ్బు వారొసంగిరి.

ద్రవ్యము వసూలు చేయుటకును, నష్టపడినవారికి సహాయపడుటకును చేయుచున్న సహాయకార్యములకు సర్వసభ్యులు తోడ్పడుటకును మేయరు అభ్యర్థించెను ఒక ఉపసంఘ మేర్పరుపబడెను.

ఇట్టి విపత్తు మరల జరుగకుండ వెంటనే చర్య వైకొనవలెనని ఇండియాప్రభుత్వము వారిని కోరదు తీర్మానము సభవారు పాసొనరించిరి. మరియొక తీర్మానంద్వారా సభవారు నష్టపడినవారి యెడల సానుభూతి ప్రకటించిరి. అ. ప్రె.

కీ. శే. సర్ కూర్మా రెడ్డినాయుడుగారు

తైలవర్ణ చిత్ర ఆవిష్కరణము

మద్రాసుగవర్నరుగారి ప్రశంస

మదరాసు, ఏప్రిల్ 18:

కీ॥ శే॥ సర్. కూర్మా వెంకటరెడ్డి నాయుడుగారి తైలవర్ణచిత్రమును మదరాసు గవర్నరు సర్. ఆర్థరుహోప్‌గారు నిన్న సాయంకాలం సెనేటు మందిరమందు తెరచిరి. సర్. కూర్మాగారు చనిపోయిన తరువాత చన్నపురి ఆంధ్రమహాసభలో జరిగిన బహిరంగసభయందు నియమింపబడిన స్మారక సంఘంవారు ఈ చిత్రమును తయారు చేయించి, విశ్వవిద్యాలయమునకు దానంచేసినదియు, సుప్రసిద్ధ ఆంధ్ర చిత్రకారులగు ఎస్. ఎస్. చేమకూర్‌గారు దీనిని చిత్రించినదియు, కార్యదర్శి ఎం. రామానుజరావునాయుడుగారు నివేదికయందు తెలిపిరి.

స్మారక సంఘాధ్యక్షులగు డి. బ. వి. వెంకటరమణరావు నాయుడుగారు గవర్నరుగారిని పటం తెరువగోరుచు, తాము నలుబదేండ్లుగ రెడ్డినాయుడుగారి సెరింగియంటిమనియు, మూడులు మార్టరుగ జీవితం ప్రారంభించి రాష్ట్రగవర్నరు పదవి నధిష్ఠించిన ఆ మహనీయుని ప్రతిభ, గుణసంపద కొనియాడదగినయన్నవనియు చెప్పిరి. సర్ కూర్మాగారు తమ శక్తిని స్వంత అభివృద్ధికి దేశాభివృద్ధికి గూడ వినియోగింప పాటుపడిరి. అప్పట్లో కాంగ్రెసు సభ్యులుగ కూడనుండేవారు. ప్రజాహిత కార్యములందు పాల్గొనుట అతని కెంతో అభిలాష. తెలుగు, ఇంగ్లీషులందు వక్త. 1915లో బ్రాహ్మణేతరోద్యమము, అప్పటి రాజకీయములందు కొన్ని అధ్యాయములను సవరించుటకు ప్రారంభింపబడినపుడు అందలి న్యాయము గుర్తించి మన స్మార్తిగ అందు చేరిరి. సర్ కూర్మాగారు స్వార్థానికి కోట్లుమార్చే రాజకీయవేత్తగాదు. మంత్రిగాను, ద. ఆఫ్రికాలో ఏజెంటుగాను, మదరాసు, అన్నామలై, విశ్వవిద్యాలయముల ఉపాధ్యక్షుడుగను, రిక్రూటుమెంటు కమిటీ అధ్యక్షులుగాను చాల కీర్తివంతముగ పనిచేసిరి. వారి ధర్మగుణము, కార్యనిర్వహణచతుర రాజభక్తి మెచ్చదగియున్నవి. అని వెంకటరమణ రావుగారు తెలిపిరి.

గవర్నరుగారు

గవర్నరుగారు రెడ్డినాయుడుగారంటే తమ కెంతో గౌరవమునియు, వారొసంగిన సలహాలు ఎంతో సరియైనవనియు, మదరాసుగూర్చి ఇండియాగూర్చి వారు తెలిపినవిషయములు ఎంతయు నిజమైనవనియు తెలిపిరి. సర్ కూర్మాగారి సలహాలు ఎంతో విలువయినవనియు, వారు పోవడం తనకు చాలకష్టంగా భావించుచున్నాననియు తెలిపిరి. సర్ కూర్మాగారు రాజ్యాంగ విధానం మార్పులేమయినా సరే ముందు యుద్ధం వచ్చింది కనుక, దానిలో గెలవాలను దీక్షతో రిక్రూటుమెంటు కమిటీ అధ్యక్షులుగ మంచిసేవ చేసి రనియు, డిఫెన్సు కౌన్సిలు సభ్యులుగ నియమింపబడి ఆ సభకు పోజాలకుండానే చనిపోవుట విచారకర మనియు తెలిపిరి. సర్ కూర్మాగారు గెలుపు ఓటములకు సరిసమానంగానే చూచుచూనే ఉదారస్వభావు లనిరి.

గవర్నరుగారు పటముపై తెరతీసిన పిమ్మట అది అచ్చంగా రెడ్డినాయుడిగారి జీవకళ లట్టిపడునట్లు చిత్రించిన చిత్రకారులు చెమకూరుగారిని అభినందించి కరస్పర్శగావించి, కార్యక్షేపిలిచి చూపించి, చిత్రంచాలబాగున్నదని పేరొకసారి చెప్పి, దీని నెక్కడుంచెదరని యడుగ గ్రంథాలయసుపరిచారకు డా॥ ఎ. ల. నరసింహారావుగారు బదులు చెప్పిరి.

రా॥ బి॥ ఎం. నరసింహం పంతులుగారు పటముకు నిశ్వవిద్యాలయమునకు బహుమతి చేయుచున్నామని చెప్పి, సర్ కూర్మాగారు తమకు ఉపాధ్యాయులుగ నుండిరనియు, తాము వారిని 50 సంవత్సరములుగ ఎరుంగుదు మనియు చెప్పిరి.

డా॥ ఏ. లక్ష్మణస్వామి మొదల్యారు పటమును స్వీకరించుచు సర్ రెడ్డిగారు మంత్రిగ నుండి యీ విశ్వవిద్యాలయం బోధనయేకాక అఫీలియేటింగు విశ్వవిద్యాలయంగా మార్చిరనియు, దీనికి ఉపాధ్యక్షులుగ నుండిరనియు, అందుచే యీ పటము యిచట యుండుటు చితమనియు చెప్పిరి.

బి. రామచంద్ర పట్టిగారు అందరికి వందనము లర్పించెను. డా॥ జయకరు, సర్ సి. ఆర్. రెడ్డి, సర్ సి. పి. రామస్వామయ్యరు, సర్ పాత్రో, వణ్ణారం పెట్టి, పి. రాజగోపాలాచారి, ఎ. పి. పట్టాభి, లక్ష్మణస్వామి ముదలి మొదలగు వారు పాల్గొనిరి.

సభకు అధ్యక్షు డి పెద్ద బంధువు యుండెను.

గుంటూరు కృష్ణజిల్లా బోర్డులు

మే జూన్ నెలలలో పునరుద్ధరణ

మదరాసు, ఏప్రిల్ 18:

ఆర్థిక అసమర్థతను సరిచేయుటకు రెండేండ్లక్రిందట రద్దుచేయబడిన కృష్ణ గుంటూరుజిల్లాబోర్డులను మే, జూనుమాసములందు వరుసగ పునరుద్ధరించుటకు ప్రభుత్వంవారు నిశ్చయించిరి. ప్రభుత్వంవారు క్రొత్తసభ్యులను నామినేటుచేసి గతిటులో ప్రకటింపరు ఆసభ్యులు అధ్యక్షుడు ఉపాధ్యక్షులను ఎన్నుకొందురు.

డిటినిన్యూల విడుదల

నెల్లూరుజిల్లా అల్లూరు గ్రామవాస్తవ్యులును తంజావూరు స్పెషల్ జైలులో వుంటి ప్రస్తుతం పెరోలుమీదనున్న శ్రీయుత బత్తిన రామకృష్ణారెడ్డి ప్రస్తుతం తంజావూరు జైలులోనే వున్న శ్రీయుత అల్లూరు రంగారెడ్డిగారలు నిన్న బేషరతుగా విడుదలచేయబడిరి.

బల్లారి కలక్టరు మార్పు

ఐ. ఎం. ఫ్రేజరుగారు ఐ. సి. ఎస్. బల్లారి జిల్లాకలక్టరు మే 1 వ తేదీనుండి ఒకనెల 15 రోజులు సెలవుపొందబడిరి. వారిస్థానే పి. ఎస్. విశ్వనాథయ్యరుగారు హోస్పేట సబుకలక్టరు, బల్లారి జిల్లాకలక్టరుగా నియమింపబడిరి.

మంచినీటిచేవల అభివృద్ధి బోర్డు

మదరాసు రాష్ట్రమునందు చెరువులు నుంతలలో చేవల పరిశ్రమ యెక్కువ విస్తరించుచున్నందున, వివిధప్రాంతములందలి యీ పరిశ్రమ సమస్యలను సమన్వయింపజేయుటకు ఇంతకు పూర్వమే 4 వ తేదీన ప్రభుత్వంవారు స్థాపించిరి. డా॥ టి. జె. జాకోబుగారు డి. ఎస్. సి. అధ్యక్షులుగాను, 5 గురు అసిస్టెంటు డైరెక్టరులు సభ్యులుగ నుందురు.

కీ॥ శే॥ శేషయ్యంగారు

రా. బ. కె. వి. శేషయ్యంగారు, అడ్వకేటు గోపాలపురంలో స్వగృహమందు నిన్నరాత్రి హృద్రోగంవలన చనిపోయిరి. వీరి వయస్సు 58. సంఘసంస్కరణయం దభిలాషగలిగి స్త్రీ జనోద్ధరణ కార్యములందు శ్రద్ధకలిగి మైలాపూరు సేవనలు గరల్ స్కూలు కార్యదర్శిగ నుండిరి.

సింహళంలో మవుంటుబాటను

1 వ తేదీ తరువాయి

ఎక్కువ ఏకాగ్రత అవసరం అవుతుంది. మౌంట్‌బాటన్ ప్రభువుకు కావలసిందియావత్తూ సరఫరా చేయటానికి మనం సిద్ధంగా వుండాలి.

ఐరోపాసంగ్రామం ముగిసింతరవాత కూడా తూరుపుయుద్ధం జరుగుతుంది. దీర్ఘకాలం విసుగులేకుండా కష్టములు సహించటానికి మనం సంసిద్ధంగా వుండాలి. చివరకు సింహళంయొక్క యుద్ధప్రయత్నం కష్టసహనశక్తికి పరీక్షగా పరిణమిస్తుంది. గత రెండుసంవత్సరాలుగా అమలుపరుస్తున్న నిర్బంధాలు, కష్టాలు మరికొంతకాలంవరకు తప్పవు. సింహళప్రజలు వీటిని సంతోషంగా భరించవలెనని కోరుకున్నాను" అన్నారు.

ఆహారపరిస్థితి

సింహళంయొక్క ఆహారపరిస్థితిని గురించి సర్వసేనాని మాట్లాడుచూ ఆహార విషయంలో ఇతరవర కన్నదుగానీ లేని విషమస్థితి ప్రస్తుతం సంభవించిందన్నప్పటికీ సింహళదేశంలో ఆహారోత్పత్తి అవకాశాలు అపారమైనవనీ, అందుచేత పనిచేయగల స్త్రీ పురుషులు యావన్మందీ ఆహారోత్పత్తికి సాయపడవలసిందనికోరారు. అత్యావసరపరిస్థితిలోనుగూడా ప్రజలు స్వయంసహాయం చేసుకొనినపక్షంలో వారి భవిష్యత్తు అంధకారబంధురంగా వుంటుందని సర్ కూర్మాగారన్నారు.

'ఎంత అవకాశం వున్నదో అంతవరకు వస్తూత్పత్తిని అధికంచేయాలి. ముఖ్యంగా రబ్బరును ఎక్కువ ఉత్పత్తిచెయ్యాలి. మన రక్షణప్రయత్నాలు నిపుణంగానూ, జాగరూకతతోనూ నిర్వహించబడాలి, క్రమేపీ రాబోవు ఇతరమైన పరిస్థితులన్నిటికి మనం సిద్ధంగా వుండాలి.'

బర్మా, మలయా, సుమత్రాలు వేయిమైళ్లలోపు

'మౌంటుబాటను కొత్తగా ఏర్పడుచున్న కార్యాలయానికి బర్మా, మలయా, సూనస్తున్నూ, సుమత్రాలో కొంతభాగమున్నూ వెయ్యిమైళ్లవలయం లోపలి నున్నవి ఢిల్లీనుంచి వెయ్యిమైళ్ల వలయం గీస్తే రంగూనూ మాత్రమే లందులో చేరేది. బర్మాలో తిక్కలభాగమూ, మలయా కూడుకుతూ ఈ వలయానికి బయటనే వుంటుందు అని వార్తాలేఖరి గోపాలస్ వ్రాస్తున్నాడు.

కీ. శే. సర్ కూర్మా రెడ్డినాయుడుగారు

తైలవర్ణ చిత్ర ఆవిష్కరణము

మద్రాసుగవర్నరుగారి ప్రశంస

మదరాసు, ఏప్రిల్ 18:

కీ॥ శే॥ సర్. కూర్మా వెంకటరెడ్డి నాయుడుగారి తైలవర్ణచిత్రమును మదరాసు గవర్నరు సర్. ఆర్థరుహోప్‌గారు నిన్న సాయంకాలం సెనేటు మందిరమందు తెరచిరి. సర్. కూర్మాగారు చనిపోయిన తరువాత చన్నపురి ఆంధ్రమహాసభలో జరిగిన బహిరంగసభయందు నియమింపబడిన స్మారక సంఘంవారు ఈ చిత్రమును తయారు చేయించి, విశ్వవిద్యాలయమునకు దానంచేసినదియు, సుప్రసిద్ధ ఆంధ్ర చిత్రకారులగు ఎస్. ఎస్. చేమకూర్‌గారు దీనిని చిత్రించినదియు, కార్యదర్శి ఎం. రామానుజరావునాయుడుగారు నివేదికయందు తెలిపిరి.

స్మారక సంఘాధ్యక్షులగు డి. బ., వి. వెంకటరమణరావు నాయుడుగారు గవ

"స్టార్ రంగూన్ డైమండ్లు"

ఇతర డైమండ్లకంటె మేలైనవి.

ఏ. సుబ్బరాయులు చెట్టి,

షరాఫ్ మర్చంట్,

బిగ్ బజార్ స్ట్రీట్, తిరుచినాపల్లి.

మరాపు లందరినద్ద దొరకును.

అందమైన వెండి లలో

స్పూన్ సెట్టులు

శుద్ధ నికిల్ సిల్వర్ మీద

సిల్వర్ పూయబడినది.

మిక్కిలి ప్రయోజనకారియైనవి

6 టీస్పూనులు కేసులో	రు 14/-
6 టీస్పూనులు, షుగర్ స్పూన్, కేసులో ...	రు 17/8/-
6 టీస్పూనులు, ఒకజత షుగర్ టాంగులు కేసులో	రు 18/-
6 టీస్పూనులు, వెన్నకత్తి, షుగర్ స్పూన్, జాం స్పూన్, కేసులో	రు 24/-
6 టీస్పూనులు, వెన్నకత్తి, జాం స్పూను, సాస్ లేడిల్, షుగర్ టాంగ్సు, కేసులో ...	రు 28/-
6 పాస్ట్రీ ఫోర్కులు కేసులో ...	రు 15/8/-
6 పాస్ట్రీ ఫోర్కులు సర్వర్‌తో కేసులో	రు 19/8/-
2 డిజర్టు స్పూనులు 2 డిజర్టు ఫోర్కులు 2 స్టెయిన్ లెస్ స్టీల్ కత్తులు కేసులో	రు 29/8/-

బయటనుండి వచ్చు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

Orr & Sons Ltd

MADRAS. 100 CASMUND RANGOON.

POST BOX No 317 MADRAS.

ఉద్రేకము వెంబడే నిస్సత్తువ



మానవచైతన్యాన్ని అధునికజీవితం అన్నివిధాలా ఉద్వేగపరచటంవల్ల మానవుడు తన శక్తిని దుర్వ్యయపరిచి చివరకు తన "పరాంమీద జీవించటం" మొదలు పెడతాడు. అటుపైన కలిగే విపత్తు డాక్టర్లకందరికీ సుపరిచితమైనదే: అకాల శక్తి క్షీణించటమూ, ఇంద్రియవాంఛలు వన్నగింతుమూ. ఒక్కొక్కప్పుడు మానవుడు పూర్తిగా కూలిపోవటమూనూ.

త్వరలో మేలుకోండి!

మీరు మితంపాటించక మసలుతున్నట్లయితే మీ ఆరోగ్యం సంపూర్ణంగా శిథిలమయేదాకా ఉపేక్షించక నేడే అలంబిక్ వారి నెర్వితోన్ పుచ్చుకొనటం ప్రారంభించండి. ఈ అద్భుతమైన టానిక్కు మీ నరాలకు కొత్తజీవం చేకూర్చి మీకు మాలిన శక్తినిస్తుంది. అధికమైన లాభంపొంద గలందుకు నెర్వితోను పుచ్చుకునే కాలంలో మీరు మీ వ్యాపకాలను చాలవరకు తగ్గించటం మంచిది.

Alembic నెర్వితోన్

నిస్సత్తువను హరించి బలంచేకూర్చును

NERVI-tone

అలంబిక్ కెమికల్ వర్క్సు, వడోదర.

సంతానం తప్పక కలుగును



మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలంగడచి పిల్లలు కలుగని స్త్రీలు మా మందును వాడగా యేడు రాత్రులు పుచ్చుకొన్న సంతానము లనుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. శుభమంటు పలువురు స్త్రీలకు సంతానధిక్కు పెట్టింది.

ఒక్క ప్రెగ్నాల్ సీసాలో 7 మోతాదులుండును. ఇల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 వేరు.

ఆర్డర్లను యీదిగువ అడ్రసుకు పంపుకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా, సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 2 (2-69)

LADY DOCTOR, ZENANA DAWA KHANA, C. D. T. Post Box 34, DELHI.

రాష్ట్ర వార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

దామరపాకం

ఏప్రిలు 14: స్థానిక "శ్రీ నాగేశ్వర గ్రంథాలయ" తృతీయ వార్షికోత్సవము, శ్రీ జె. వై. రెడ్డిగారి యధ్యక్షతన జరుపబడెను. వట్లూరి సుబ్రహ్మణ్యంగారు శ్రీ॥ శ్రీ॥ పంతులుగారిని గురించి ప్రసంగించిరి.

బళ్లారి

ఏప్రిలు 15: బళ్లారి మ్యునిసిపలు శిశు శరణాలయములో మ్యూక్ సతిగారి అధ్యక్షతను పసిపాపలకు, బీదస్త్రీలకు ఉచితముగ వస్త్రము లివ్వబడెను. కాసిటరీఇన్ స్పెక్టరు లోకనారాయణరావుగారు దీనికి ప్రోత్సాహకులు.

జయపురం

ఏప్రిల్ 11:-జయపురం వర్తకసంఘం వారి శ్రీరామ నవరాత్ర మహోత్సవ సందర్భమున సీతారామపురం నివాసిని శ్రీమతి రంపా సుభద్రమ్మగారి గానకచ్చేరీ జరిపిరి శ్రీ విక్రమదేవవర్మను హోరాజు లింగారు శ్రీమతి సుభద్రమ్మగారికి స్వర్ణపతకము నిచ్చి బహూకరించిరి.

చేబ్రోలు

ఏప్రిలు 14:-గుంటూరుజిల్లా చేబ్రోలు గ్రామ చిల్లరబట్టల వ్యాపారస్థులసంఘము నకు శ్రీ మారేమళ్ల శ్రీరాములు గారు ప్రెసిడెంటుగాను, శ్రీ పల్లపోతు పున్నారావు గారు శెక్రటరీగాను, పనిశెట్టి కృష్ణమూర్తి గారు జాయంటు శెక్రటరీగాను, శ్రీ దరిశి కోటేశ్వరరావుగారు కోశాధికారిగాను ఎన్నుకొనబడిరి.

నూళ్ళూరుపేట

ఏప్రిలు 15:—ఈదినం సాయంత్రము నూళ్ళూరుపేట కాంగ్రెసుసభ్యులు, శ్రీ యింటి కృష్ణారావుగారి యాజమాన్యమున సమావేశమై "కస్తూరిబాయి స్మారకనిధి" నమూలనిమిత్తం బర స్థానికకమిటీని ఎన్నుకొనిరి. స్థానికకమిటీ అధ్యక్షులు శ్రీ రామచంద్రారెడ్డిగారు.

నిడదవోలు

ఏప్రిల్ 15: నిన్న మధ్యాహ్నము ఈ గ్రామంలోని మోటారుకారుల సంఘము తరఫున శ్రీ పుల్కిలి రామయ్య, కందుకూరి సూర్యనారాయణగార్లు అధ్యక్షతను పనిపాపలకు, సుమారు 25 వందలమంది బీదలకు శ్రీరామనవమి ఉత్సవముల సందర్భమున గొప్ప అన్నదానము గావించబడెను.

నిడుబ్రోలు

ఏప్రిల్ 12: రెడ్ క్రాస్ సొసైటీవారు సహాయార్థము నిన్న ప్రభాత్ హాలులో విప్రనారాయణ నాటకం ప్రదర్శింపబడెను యీ ప్రదర్శనము శ్రీ ఆర్. సి. జోషి ఐ. సి. యస్. సబ్‌కలెక్టరు (బంగోలు) గారి అధ్యక్షతను జరిగెను శ్రీ ఎం. జయానందంగారు సదరాసు రెడ్ క్రాస్ సొసైటీ వారికి శ్రీ కరెట్టుగారి ద్వారా డబ్బు అందజేసిరి.

గొల్లవానితిప్ప

భీమవరం, ఏప్రిలు 14:

భీమవరంసమీపంలో నున్న తోగ్రామంలో స్థాపింపబడిన సర్కార్సు ఆర్టి కల్చరలు కంపెనీయొక్క రజతోత్సవమును నిన్నటిదినం గవర్నరుగారి అడ్జైజరు శ్రీ శోంఠి రామమూర్తిపంతులుగారు జరిపిరి. కంపెనీ అధ్యక్షులు శ్రీ దాసెర్ల సూర్యనారాయణగారు రిపోర్టుచదివిరి. ఈ సందర్భంలోనే శ్రీరామమూర్తి పంతులుగారు జోస్యుల సుబ్బారావుగారి తైలవర్ణ చిత్రపటమును బహిర్గతమొనర్చిరి. స్వ. వి.

గుంటూరు

ఏప్రిల్ 16: నిన్న గుంటూరు అరండేల్‌పేట బ్రాంచి హిందూ కాలేజీ హైస్కూలు సాహిత్య సమితి వార్షికోత్సవము శ్రీయుత పి. రామకృష్ణయ్యగారు ఐ. సి. యస్. జిల్లా జడ్జీగారి అధ్యక్షతన జరిగెను. శ్రీ రామకృష్ణన్ సతీమణి బహుమతి లిచ్చారు. శ్రీ బి. రామచంద్రరావు ఎం. ఎ. ప్రిన్సిపాల్ ఉపన్యసించారు.

నిన్నటివరకు కమ్యూనిస్టుగా గుంటూరు రాడికల్ పార్టీ ప్రధాన నాయకుడు శ్రీ జి. యస్. హరిగారు సరోజినీదేవిని వరించి యనూడారు. చాల పురస్కారములు విచ్చేశారు.

కొప్పర్రు

ఏప్రిల్ 13: నిన్న పశ్చిమగోదావరి జిల్లా కొప్పర్రుగ్రామ విద్యాసమితి ద్వితీయవార్షికోత్సవము జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ గ్రంథి వెంకటరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ రేపల్లె మృత్యుంజయుడుగారు విద్యాసమితి నరించిన్నా, యాళ్లబండి రంగనాయకులుగారు గ్రంథాలయాలుకరించిన్నా ఉపన్యసించిరి. సభానంతరము శ్రీ యిందర భాస్కరరావుగారిచే విలువిద్యాప్రదర్శనము చేయబడెను. సాయంకాలము విద్యాసమితి వారిచే ఎప్పుడూయింటే అనే ప్రహసనము, ఎవుగారు యువజనసంఘమువారిచే నిచిత్రప్రదర్శనములతదనంతరము కమ్యూనిస్టు దురాక్రమణ వారిచే జాలూరావు దురాక్రమణ తెప్పబడెను.

అధికారుల రిపోర్టులోని అసత్యం

కానూరు ప్రాజెక్టు-రైతుల కమిటీ తీర్మానం

నిడదవోలు, ఏప్రిలు 14:—

నిన్న మధ్యాహ్నము కానూరులో శ్రీమత్ కందాళ శేషగోపాచార్యుల వారి అధ్యక్షతను కానూరు ప్రాజెక్టు రైతులకమిటీ సమావేశమై ఈ దిగువ తీర్మానము లేకగ్రీవముగా గావించబడెను.

ఈ ప్రాజెక్టు ప్రాంతపు రైతులు చాలమంది, అనేకమార్లు అర్జీలద్వారానూ, రాయబారముల ద్వారానూ అధికారులను, ఆహారపటలను సందించుటపై ఈ స్కీమును త్వరితముగా అమలు జరుపవలసినదని కోరినను, అధికారులు ఆకస్మికముగా ఆపుచేయుట, రైతులందరికిని విస్మయము కలుగజేసినది. ప్రభుత్వమువారికి అధికారులు సిఫార్సుచేసినట్లుగా రైతులు వ్యాపారపు పంటయందు ఎంతమాత్రము శ్రద్ధ గలిగియుండలేదు. రైతులు ఆహారపు పంటలే పండించుటకు సిద్ధముగా నున్నారు. ప్రభుత్వం అధికాహారోత్పత్తి, దేశరక్షణ కావాలని కోరుతూ కూడా అరువదివేల బస్తాలు పంట పండుటకు అవకాశము గల స్కీమును రద్దుచేయుట శోచనీయము. రాష్ట్ర ఆహారకమిటీవారు, ప్రభుత్వము దీని ప్రాముఖ్యతను గుర్తించి, నిజపరిస్థితులను విచారించి ఈ స్కీమును వెంటనే ఆచరణకు తీసుకొనిరావలయునని ఈ సమావేశం కోరుచున్నది.

దానితోబాటు పెండ్యాల పంపింగు స్కీమును కూడా అమలు జరిపినచో 7500 ఎకరములు సేద్యమునకు కచ్చు అవకాశము గలుగునుగాన, ఈ స్కీమునుకూడా అమలుజరుపవలయునని ప్రభుత్వమువారిని కోరుచున్నాము.

మే 1 వ తేదీన్కానూరులో కానూరు ప్రాజెక్టుస్కీము రైతుమహాసభ జరుపుటకున్నూ, ఆ సభకు యానన్నంది రైతులు రావలసినదని కోరుచూ తీర్మానింపబడెను.

(స్వ. వి.)

కర్నూలు

ఏప్రిలు 14: కర్నూలు పట్టణములో కష్టాల పరిహారాచేయడము తమవల్ల కాదని, అందుకల్ల తమకు యెక్కువసొమ్ము నష్టము కలుగుచున్నదని కర్నూలుజిల్లాహోల్ సేల్ స్టోర్సుయొక్క కార్యనిర్వాహక వర్గసమావేశములో తీర్మానింపబడెను. కర్నూలు పట్టణములో ప్రస్తుతం కష్టాలు పడులకొట్టినది రూపాయికి 8½ మణుగులవంతున విక్రయింపబడుచున్నది.

దేశోద్ధారక నాగేశ్వరరావుగారి హరిజనహాస్టలు సహాయార్థం నిన్నటి దినం నాటకప్రదర్శనం జరపబడెను శ్రీ కేమూరి గన్నయ్య, నిడుదవోలు సుబ్బారావు, బుర్రప్రగడ మణి, లలిత మొదలగునటులు పాల్గొనిరి. మొత్తము రూ 1800/- వసూలైనది. శ్రీమతి బుర్రప్రగడ మణి హరిజనసేవాసంఘాధ్యక్షురాలు శ్రీయుత బి. చిన్నశివారెడ్డిగారు రజతపాత్రను బహూకరించిరి.

సూళూరుపేట

ఏప్రిలు 11: ఇచ్చట గత రెండు సంవత్సరములుగా తాలూకా తహశీలుదారుగా వుండిన శ్రీ ఆదికేశవులు నాయుడుగారిని బళ్లారి జిల్లా స్టాటికల్ ఆఫీసరుగా మార్చియున్నారు. వారిస్థానే బళ్లారితాలూకా తహశీల్దారుగారైన శ్రీ అబ్దుల్ రహిమాను సాహెబుగారు నియమింపబడిరి.

బళ్లారిజిల్లా జాతీయ యుద్ధరంగ దళము వారు నూతి రక్షోత్సవమునందు మూడు రోజులవరకు యుద్ధితోలుబొమ్మల ప్రదర్శనములను సినిమా ప్రదర్శనములను ఉపన్యాసములను గావించి ప్రచారమును గావించిరి.

సెలవుపైనుండు జనాబ్ మహమ్మదు గౌసు సాహెబు బహద్దూర్ డిప్టీకలెక్టరు గారు తమ కొమార్తె వివాహమును నిన్నటి దినము యిచ్చట గావించిరి. వివాహమునకు అధికారులును, అనధికారులును అనేకులు వచ్చియుండిరి.

పెనుకొండ

ఏప్రిల్ 15: నిన్నటిదినము సాయంకాలము యీ యూరి గ్రామము చూడబడెను యీ దినమున సబ్‌కలెక్టరు శ్రీ ఎ. యస్. అయ్యంగారి అధ్యక్షతన తాలూకాలోని కో. పరేటివ్ సొసైటీల ప్రతినిధుల యొక్కయు, ఘూస్యాముల యొక్కయు మహాసభ జరిగెను. యీ యూరివారందరు "కోఆపరేటివ్ లోన్ అండ్ సేల్ సొసైటీ"ను స్థాపించవలెనని తీర్మానించబడెను.

పైన పైటి శ్రీ పి. టి. కృష్ణమాచార్యులు బి. ఎ. బి. ఎల్. గారు ప్రసిడెంటుగను, శ్రీ పి. అప్పిరెడ్డిగారు, కార్యదర్శులుగను, శ్రీ పి. వెంకటరమణదాస్త్రి, శ్రీ కె. సంగప్ప, శ్రీ వెంకటప్పయ్యగారు, మరి ముగ్గురు కార్యనిర్వాహక సంఘ సభ్యులుగను ఏకగ్రీవముగా ఎన్నుకొనబడిరి.

బియ్యం సప్లయి చేయు మిల్లు సౌకర్యాలు

గుంటూరుజిల్లాలో ఏర్పాటు

నిడుబ్రోలు, ఏప్రిలు 14:

రైతులధాన్యం ప్రభుత్వం ద్వారా రిక్విజిషన్ చేయబడినప్పుడు బియ్యమునే సప్లయి చేస్తామని రైతులుకోరు అధికారమున్నప్పటికీ ఆచరణలో రైతులకు రైసు మిల్లుసౌకర్యాలు లేకుండినవి. అందువలన మధ్యవర్తులు లాభాలు హెచ్చుగా తీసుకొని రైతులను నష్టపెట్టుచుండిరి. యిట్టి మిల్లింగు సదుపాయాలు గల్గించమని ప్రప్రథమమునుండిన్నీ గుంటూరుజిల్లా ఇరిగేషన్ అడ్వయిజరీబోర్డు అధ్యక్షులను మార్కెటింగు ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ జి. యల్. నారాయణగారు ప్రభుత్వమువారితో జరిపిన ఫలితముగా ఈ విధముగా రైతులకు సౌకర్యములు గలుగజేయబడినవి. మద్రాసు ప్రభుత్వ రెవిన్యూబోర్డు సివిల్ సప్లయి కమిషనరుగారు గ్రెయిను పర్చేసింగు ఆఫీసరు ద్వారా గుంటూరు జిల్లాలో మిల్లింగు సౌకర్యాలు గలుగజేశారు. గుంటూరు కోఆపరేటివు మార్కెటింగు ఫెడరేషన్ ద్వారానే రైతులు ప్రభుత్వమునకు బియ్యం సప్లయి చేయుటకు సదరు ఫెడరేషన్ రైతుల ఏజంటుగా వర్తించి బియ్యంగా మార్చించి మధ్యవర్తుల లాభాలు రైతులకే చెందునట్లు ఏర్పాటు చేయుచున్నది. యిందువలన బస్తా 1-8 రు. 1-8-0 రైతుకు మిగులును.

బిలాసపూరు ఆంధ్రసమాజం

బిలాసపూరు, ఏప్రిల్ 11:

పైసమాజపు అధ్యర్యమున శ్రీరామనవమి మహోత్సవములు, ప్రత్యేకముగా నిర్మింపబడిన విశాలమైన పాకి యానాయందు, యేప్రిల్ నెల 2 వ తేదీ మొదలు ఆరురోజులను అత్యంత వైభవముగా జరిగినవి. బొబ్బిలి వాస్తవ్యులు శ్రీ దేవులపల్లి రామచంద్రుడుగారిచే పాత కథలు, శ్రీ సుసర్ల కామశాస్త్రిగారి గాన కచేరీలు, వరవిక్రయనాటకము ముఖ్యముగా చెప్పుకొనదగిన కాలక్షేపములు. ఆఖరురోజున అనగా 9 వ తేదీ ఆదివారం నాడు శ్రీ కె. రాజగోపాలుగారు సమాజం వారికి 100 రూపాయిలిచ్చి బీదలకు అన్నదానము చేయించిరి. శ్రీ జయంతి శ్రీనివాసరావుగారు, సీతాకల్యాణము రోజునకైన ఖర్చునంతయు భరించిరి. శ్రీ యం. వి. కొండలరావుగారు పట్టాభిషేకపు ఖర్చునంతయు నిచ్చిరి.

బళ్లారిహరిజన హాస్టలు వార్షికోత్సవం

బళ్లారి, ఏప్రిల్ 15:

బళ్లారిజిల్లా హరిజన హాస్టలు ద్వితీయవార్షికోత్సవ సందర్భమున, జి. యం. ఫ్రేజర్, జిల్లాకలెక్టరుగారి, నాయకత్వమున బహిర్గత మొనరింపబడెను.

హిందూపురం వాస్తవ్యులగు రావు సాహెబు దొంతి శేషయ్యశెట్టిగారు ఫ్రేజరుగారి గుణములను స్తుతించుచు, చిత్రపటమును బహిర్గత మొనరించిరి. వ్యాధ్యక్షులు డి. యల్. నంగాసరశెట్టిగారు నిర్వికను సమర్పించిరి

దొంతి శేషయ్యశెట్టిగారు రూ. 100 ల విరాళమును, పిల్ల శేషప్పశెట్టిగారు రూ. 500 విరాళమును ఇచ్చుట కంగీకరించిరి.

బళ్లారిలో కట్టెలకరవు

బళ్లారి, ఏప్రిల్ 15:

బళ్లారిలో కట్టెలకరవు తీరుటకు సంగూరు సంస్థానమువారికి వచ్చిన కట్టెల బండ్ల నాటుకపడుపరాదని కోరుచూ, కుటుంబాల మీద్వట జరిగిన బహిరంగసమావేశములో తీర్మానము చేయబడెను. బి. వెంకోబరావుగారు అధ్యక్షతవహించిరి. తుంగభద్రాప్రాజెక్టు కావలెనని మరియొక తీర్మానము కావింపబడెను.

పండిత గాయక సన్మానము

తిమ్మరసుపేట, ఏప్రిలు 14:

ఏటేట స్థానిక భక్త బృందంవారిచే జరుపబడు శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవములు యీ సంవత్సరము శ్రీ గోరంట్ల పెద్దవీరయ్యగారి ఔదార్యముచే వైభవంగా జరిగినవి. శ్రీ కట్టూరి వీరభద్రశాస్త్రిగారి పురాణం, సబ్రహ్మణ్య దీక్షితులుగారి కవితాగోష్ఠి శ్రీ పోరూరి వెంకటసుబ్బయ్య, వెంకట రమణయ్యగార్ల తరంగగోష్ఠి నిత్యము జరిగినవి. శ్రీ వైనంపాటి నరసింహారావుగారికి రు. 116/- లున్నూ భీమవరపుండ సుబ్బారావుగారికి సూర్ణ ఘంటాకంకణమున్నూ బహూకరింపబడినవి.

భట్టిప్రోలు

తేలప్లె, ఏప్రిలు 10:

తేలప్లె తాలూకా భట్టిప్రోలు గ్రామపంచాయితీకార్యాలయ శ్రీయుత భట్టిప్రోలు హనుమంతరావుగారు పోటీ లేకుండా ప్రెసిడెంటుగా యెన్నుకొనబడిరి. వీరు కాలకోలలనుండి శ్రీ విజ్ఞాన నిలయము (గ్రంథాలయం) నకు కార్యదర్శిగా పని చేయుచున్నారు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

నేలబొగ్గు టెండర్లు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేలోని ఈ దిగువ ఉదహరించిన కన్నింగుపెట్టులో నేలబొగ్గు ఏర్పాటునకుగాను టెండర్లు కోరబడుచున్నవి.

సంవత్సరమునకు సుమారు 30,000 టన్నులవరకు ఏర్పాటు చేయవలసియుండును.

వివిధరకములు కలిసియున్నది (Combined)	గుత్తి 268/17 మైలురాళ్ళ స్టేషనుపుం	డిస్ట్రిక్టు ట్రాన్సపోర్టేషన్ సూపరింటెండెంటు (పవర్) ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే రాయపురం	3—5—44 లేదినుండి 31—3—45 లేదివరకు.

పూర్వానుభవము అవసరము.

ఆఫీసరు ఇన్‌చార్జి వద్ద రు. 3 చెల్లించి టెండరుఫారములు పెట్టు బడియున్నవి. ఈపైకము వాపసుచేయబడదు.

28-4-44 నేడు మ॥ 12 గంటలలోగా టెండర్లు వాఖలు చేయవలెను.

మదరాసు, 14-4-1944.

ఇ. యల్. రాబర్టన్,

అక్టింగు చీఫ్ ఆపరేటింగు సూపరింటెండెంటు.

సున్నితమైన

యిష్టముగల

పిల్లల కాహారము

సున్నితమైన యిష్టముగల పిల్లల కాహారము. పిల్లలు ఆహారమును తీసికొన కుండుట ఎల్లప్పుడును పెంకితనమువలన గాదు. మిక్కిలి తరచుగా బలహీనతయు, అతిశ్రమయు దీనికి కారణములు. సూతనమైనదై, రుచ్యమై, బలకరమై సులభముగా జీర్ణమగు ఆహారమునకు ప్రోత్సాహ మవసరము.

సున్నితమైన ఇష్టములుగల పిల్లలు త్వరగా హార్లిక్సువలన బలమును పొందెదరు. దాని సువాసన వారికిష్టము; అది వారికి క్రమమైన ఆరోగ్యములో నుండును. హార్లిక్సు ఎట్టి సమశీతోష్ణగల జిల్లలకైన హైపోఫాస్ఫైట్ పోషణ నీయుగల రూపములోనున్న ఆహారము.

శీఘ్రముగా ఆశ్చర్యకరమగు మార్పును మీరుగూడ చెందుడు. ఆకలి హెచ్చగును, మంచినిద్రను, బలమును, శరీరము మెల్లగా బలియగును. ఆరోగ్యమును నూతనింపరంగు చెక్కిళ్లనిండ వచ్చును. త్వరగా పెరుగుటకును, కష్టపడి అరుకొనుటకును కావలసిన శక్తివంతమగు హార్లిక్సు పిల్లల కిచ్చును.

హార్లిక్స్ ఆరోగ్యమును బలమును ఇచ్చును.

H. 4144

వెంటనే బయలుదేరుటకు

ఎక్కువ వైటు, కాంతికి

Lavide

స్నాన చేయుటకు & శుభ్రపరచుటకు

లావిడ్ తీసుకు:—

కె. జయరత్నం ఎలెక్ట్రికల్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.

మౌంట్ రోడ్, మాంబలం, మద్రాసు.

మరియు, కోయంబతూరు, కరూరుకూడు, పొల్లాచ్చి.

మరియు సర్వోత్తమమైన మిగతావి గల్లలందు అమ్మకపుదారులు కావలయునని కోరియున్నాము.

శాస్త్రీయమైన ఔషధములు.

శాస్త్రీయముగ తయారుకాబడిన ఔషధములు ఎట్టివ్యాధినైనను నివారణచేయగలవు. అట్టిశాస్త్రీయ ఔషధములను మీనుల శ్రద్ధతో తయారుచేయుచు ఆంధ్రుల ఆదరాభిమానముల బడయుచున్న సంస్థ

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము,

చింతలూరు.

ఆలమూరుపోస్టు, మార్పు గోదావరిజిల్లా.

ఆంధ్రదేశమందలి ముఖ్యపట్టణములలో 30 బ్రాంచీలు గలవు. కేటలాగు ఉచితము.

గనోక్వెల్

"సెగవ్యాధిని సకాలములో చికిత్స చేసి నివర్తిచేయనియెడల యావజ్జీవము అంతులేని దురవస్థలు పాలు కాగలరు. అతడు వివాహము చేసికొనిన యెడల యే పాపమెరుగని అతని భార్యకు కూడా వ్యాధి సంక్రమించును. పలుపాట్లుపడును. సెగ, స్రావము, మంట, చురుకు, పోటు, వాపు, మూత్రవ్యాధులను, "గనోక్వెల్" అద్భుతముగ తగ్గించును. సీసా 1-3 రు. 2-8-0 అన్ని మందుషాపులలోను దొరకును."

ఈశ్వర ఫార్మసీ, మద్రాసు

గనోక్వెల్, సెగ నివారిణి

Use DENTOXYL Tooth Paste. It whitens the teeth, strengthens the gums, refreshes the mouth and sweetens the breath.

DENTOXYL TOOTH PASTE

SOLD AT ALL CHEMISTS

THE DENTOXYL CO., Sadar, KARACHI.

పో. బా. 3116 బొంబాయి. పో. బా. 1212 మద్రాసు.

ట్యూబు 1-కి రు 1/-వంతున అన్నిస్టోర్లలో దొరకును

నమ్మకమైన, గుణవంతములైన, సమస్త ఆయుర్వేద ఔషధములు దొరకు స్థలము:

శ్రీ కృష్ణ ఆయుర్వేద ఫార్మసీ,

హెడ్డాఫీసు - ఏలూరు.

కేటలాగు, సలహా ఉచితము.

ధాన్యం యంత్రములు

ధాన్యం ముట్టకుండా విద్యుచ్ఛక్తితో చేయు యంత్రములు తయారగుచున్నవి. దినమునకు 8 గంటలలో 16 బస్తాల ధాన్యం పిండగలవు. విటమిన్ సిద్ధాంతమునకు మూలకందము. ఖరీదు రూ 225/- రూ 100/- అడ్వాన్సుతో ఆర్డరు యిచ్చిన తయారుచేయబడును.

శ్రీ కృష్ణాశ్రమము
(హరిజన పారిశ్రామిక పాఠశాల)
గుంటూరు.

మోహింపచేయు ముఖరాగమునకు

కాంతి

టాయిలెట్ సోపు.



కొవ్వు సంబంధములేనిది

స్వస్తిక్ ఆయిల్ మిల్స్, లిమిటెడ్.
వాడాల, బొంబాయి 15.
సేల్సుడిపో: 21, చెకర్ స్ట్రీట్, మదరాసు.

గ్యారంటీ చికిత్స

రెడ్డి అండ్ కో.,
గోపాలపురం, తూ॥ గోదావరి.

శ్రీ మహామహిమాన్విత వేదవ్యాసము & శ్రీ కనకాభిషేక సింధూరము

సమస్త సుఖవ్యాధులకు రాజౌషధము.
స్త్రీల ఋతుశూలలు, కుసుమరోగములను మాన్పును.
ఆంధ్ర దేశమంతటా మార్మోగుచున్నవి.
శాస్త్రీయమైన 202 ఆయుర్వేదౌషధములు విక్రయమునకు దొరకును.

శ్రీ భుజంగరావు వైద్యశాల,
శాకలపర్రు, తూ॥ గోదావరి

నెలకు రు 750/- లు సంపాదించుకోండి

నెలకు రు 750/- లు సంపాదించుకొనదలచిన చురుకైనవారు గలవారు మా న్యూగోల్డు మేజస్ రీసుకోవలెను. ఈబంగారు నూటికినూరు వాళ్లు సంతృప్తిపరంగా వుంటుంది. సచిత్రమైన కేటలాగు యేజన్సిషరతులు వుచితము. 6 తుం॥ న్యూగోల్డు, 2 గాజులు, 2 చెవిపోగులు, 2 ఉంగరాలు క్రొత్త డిజైనులో చౌకరకము శాంపిల్సుగా పంపబడును. 3(2-57)

NEW GOLD WORKS Ltd. LAHORE.

మూత్రవ్యాధి

ఒకరోగి నిజమైన కథ

"అయ్యా, నేను డాక్టరును మారిన రెండేండ్ల క్రితం నాకు చాలకాలం అమిత బాధపడ్డాను. దాహం, కాళ్లతీపు, అలసట, నిస్సత్తువ యివి నా లక్షణాలు. ఒక డాక్టరు ఇచ్చిన యిన్సులైన్ మందువల్ల ప్రయోజనం లేకపోయింది. డయాబెటిస్ సరించి న్యూజిలాండ్ రేడియోలో విని వెంటనే ఆ మందు తెప్పించాను.

మొదటివారం గడచిన తరువాత కొంచెం గుణం కనబడ్డది. డయాబెటిస్ వల్ల యిప్పుడు నుంచి ఆరోగ్యం చేకూరింది ప్రతిరోజు చేస్తూన్న మూత్రపరీక్షలో చక్కెర జాడే కనబడటం లేదు"(సం.) ఎఫ్. మిచెల్.

రోజూ మాకు యిటువంటివి అనేక జాబులు వస్తున్నవి. ఒకబుడ్డి వాడిచూడండి దాని మహత్తును ఆశ్చర్యపోతారు. ప్రతి పెద్దనుండుల దుకాణంలోను కొమిట్టుపద్దకు కోరుకుతుంది. బుడ్డి వెల రు 5/-లు. లేదా కింద అడ్రెసుకు డ్రాఫ్ట్ పి. పి. పి. గా తెప్పించుకోండి. పోస్టే? ఉచితము.

DIAMELIN, P. B. No. 55, Delhi.
(కోరినవారికి పూర్తి వివరాలు పంపుతాము)

సోల్ యేజంట్లు:
అప్పా అండ్ కో.,
నైనాబజారు, మద్రాసు.

మీ వెండ్రుకలను కాపాడుకొనే సాధనము

మీ వెండ్రుకలను కాపాడుకొనటం మీ చేతుల్లోనే వుంది...చాలా సులభం. కేశములు పెరగటానికి చాలా తోడ్పడుతుంది. నాటి అందాన్ని కాపాడుతుంది—ఒక సీసా

కామినియా నూనె (రిజిస్టర్డు)

ఆపని చేస్తుంది...మరపురానిది...దాని అద్వితీయమైన సువాసన — పేరును తగినట్లు పని చేస్తుంది.

ఒట్టో డిల్ బహార్ (రిజిస్టర్డు)

అతి మనోహరమైన అత్తరు - అసాధారణమైనది. దానితో పోల్చదగినది యింకొకటి లేదు.

సోల్ యేజంట్లు:—
ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,
బొంబాయి, 3. No. A

భారతరాజ్యాంగ విధానం

శ్రీ రామమూర్తిగారి ప్రసంగం

చెన్నపురి, ఏప్రిల్ 17:

చెన్నపురి ఆంధ్రమహాసభ అధ్వర్యాన నిన్న సాయంత్రం వి. పి హాలులో జరిగిన సభలో శ్రీ ప్రతాపగిరి రామమూర్తిగారు భారతరాజ్యాంగ విధానాన్ని గూర్చి మాట్లాడారు. శ్రీ బి. ఎస్. మూర్తిగారు అధ్యక్షత వహించారు.

ప్రొ॥ రామమూర్తి ప్రసంగం

బ్రిటిషు పార్లమెంటు మన్ని వుంగరాల వేళ్లతో ముట్టుచున్నంతకాలం మన మెంతో మెత్తుకున్నా, ఎంత విదలించుకున్నా భారతకార్యదర్శి మన నెత్తిమీంచి దిగేమాట వట్టిది. పార్లమెంటుసార్వభౌమత్వం నిత్యమైనంతకాలం అతని వుద్యోగం సత్యమే ఈ వుద్యోగంసృష్టిలోనే ఒక తమాషా వుంది. ఇండియాను సుప్రీంగా వుంచుకున్న పార్లమెంటుగూడా అతని రోమాంచాన్నంట వీలులేదు. ఏమైనా అధికారాలు భారతప్రభుత్వపరం చెయ్యదలచుకుంటే అల్లాచెయ్యటం అగత్యమని అతనికి తోచి, అతను ఇష్టపడి, అతను సిఫార్సుచేసినట్లయితే అది సాధ్యపడుతుంది గాని, లేకపోతే బ్రహ్మాండం తల్లక్రిందులయినా అతని ఆధిపత్యం వీసం ఎత్తుతగ్గటానికి వీలు లేదు. వ్యాపారానికని బేరానికివచ్చి ఏదైన దుర్విపాకంవల్లనైతేనేం మనదేశంలో తిష్ఠవేసి బ్రిటిషువారు 'స్థిరోభవ' వరదోభవ' అయ్యారు. అటులాభాలు పోగొట్టుకోరాదు

ఇంగ్లాండురాజు 'సర్వాధికారి'

ఇటు రాజ్యాన్ని విడివరాదు. అందుకోసం రాజ్యపాలన బ్రిటిషు పార్లమెంటుకు కట్టబెట్టారు. కార్యదర్శి హోదా సృష్టింపబడింది. అప్పటికి పూర్వమే పార్లమెంటు మాటపాటియై చెల్లుతోంది. తర్వాత పార్లమెంటు అనేక సంస్కరణలు తెచ్చి తనపట్టును గట్టిచేసుకుంది. ఈ కథ అర్థం కావాలంటే బ్రిటిషు రాజ్యాంగవిధానాన్ని సూక్ష్మంగా తెలుసుకోవాలి. ఒకానొకప్పుడు ఇంగ్లండు రాజు నిజమైన రాజుగానే వుండేవాడు. కాని 1688 విప్లవానంతరం అతని కతనే సాటి అయ్యాడు. మొదట రాజు అధికారాలు హెచ్చుచేసుకో జూచినప్పుడల్లా ప్రజలు ఎదిర్చారు. క్రమేణ కాబినెటు పద్ధతివచ్చాక అతని అధికారాలను వాళ్లకు గా వాళ్లే కోతి రెట్లు పెంచారు. ప్రభుత్వ కార్యం ఏంజరిగినా రాజుపేరిటే చేస్తారు. వాస్తవానికిమాత్రం అతని అధికారం పూజ్యం. అధికారాన్ని వినియోగించరాదనే సంప్రదాయంపైనే అతని కన్ని అధికారా లిచ్చారు. శాసనంలో చూస్తేనటుకు అతనే సర్వాధికారి. అదీ పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలోని స్వారస్యం ఇచ్చింది వుత్తత్తి అధికారం కాబట్టి బాధ్యతకూడా నీకు లేదు పొమ్మన్నారు. రాజుపేరిట ఇంకొకడు అధికారం చలాయిస్తాడు గాని రాజు స్వతంత్రంగా ఏమీ చెయ్యడు. కాని సర్వం రాజుపేరిటే జరుగుతుంది. కాబినెట్ మీటింగులకు 1 వజార్జి, రెండవజార్జి హాజరయ్యారు. కాని వారు పరరాజులవటం వల్ల భాష తెలియనందున మీటింగుకు వచ్చి ప్రయోజనం లేదని రావటంకూడా మానేశారు. అదే సంప్రదాయమైపోయింది. ఇప్పుడు రాజు కాబినెటు మీటింగుకు హాజరు కాగూడదు. మనదేశంలోగూడా, రాజప్రతినిధి, గవర్నర్లస్థితి తద్వతే కావాలి.

బాధ్యత-అధికారం

బాధ్యత ఇస్తే అధికారంగూడా ఇవ్వాలి. రెంటికీ అవినాభావసంబంధం వుంది. బాధ్యతలేని అధికారం నిర్వీర్యం. అధికారంలేని బాధ్యత నిరంకుశంగా పరిణమిస్తుంది. ఎక్కడైనాగాని పార్లమెంటరీపద్ధతి రాణించాలంటే ఈ రెంటినీ సమన్వయం చెయ్యాలి. భారతదేశంలో ఇది మృగ్యం. అందువల్లనే ప్రజలకును ప్రభుత్వానికీ ఇంత అగాధం ఏర్పడింది 1935 చట్టంలో రాష్ట్రీయ స్వాతంత్ర్యమని బాధ్యత మటుకు అంటగట్టి అధికారాలు హ్రస్వం చెట్టారు అందువల్లనే రాష్ట్రీయ స్వాతంత్ర్యం బూటకమని తేలిపోయి పరిహాస్యాస్పదమైపోయింది.

రాష్ట్రాలన్నింటినీ ఒకతీరున దిద్దుకు రావటానికి కేంద్రంలో కొన్ని అధికారాలు ప్రత్యేకంగా కేంద్రీకరింప జెయ్యటం అగత్యమే, గాని అది ప్రతిమించరాదు 1919 నాటికి ఇవి కేంద్ర ప్రభుత్వ విషయాలు- ఇవి రాష్ట్రీయ విషయాలు-అనే నిర్వచనం జరిగిపోయింది. మొదట్లో నిత్య వ్యవహారాలకు సంబంధించినవిషయాలవటంవల్ల గవర్నర్లకు శాసనాలు చెయ్యవలసిన అవసరం లేకపోయింది. పోనుపోను వీని అవసరం పెరిగిన కొద్దీ దేశీయుల సహాయం కావలసివచ్చింది. హిందూ ధర్మశాస్త్రాన్ని క్రోడీకరింపవలసి వచ్చి లా మెంబరు వుద్యోగం వేశారు. ఇల్లా ఒక్కొక్కశాఖకే ఒక్కొక్క మెంబరు చొప్పున ఎక్జిక్యూటివ్ శాసనాలు వలసింద. అడిషనల్ మెంబర్లకు ఓటుచేసే అధికారం లేకపోయింది. తరువాత లెజిస్లేటివ్ కౌన్సిలు వచ్చింది. ఇది సైప్రాయి ఎక్జిక్యూటివ్ కౌన్సిలుకన్న విస్తార స్వరూపమే ప్రజలకోసం పరిపాలన సాగిస్తున్నామంటారు. గాని ప్రజలు పాలించరాదు టారు. వాళ్లకు పరిపాలన తెలియదని అందుకోసమే తామిక్కడ వున్నామనీ అంటారు. నిరంకుశ ప్రభువులతో వచ్చిన తంటాయే ఇది. ప్రజాప్రేమకోసం ప్రజాప్రతినిధుల సహకారాన్ని ఏతుణాన్నైనా అంగీకరించారో ఆక్షణంలోనే వారివాదంలోని పీటిమాత బయటబడిపోయింది

ప్రాతిపదిక ప్రభుత్వాధ్యక్షతా యుత ప్రభుత్వం ఎన్నటికీ కాజాలదు వారెంత మహామహులైనా వారిబాధ్యత మిథ్యాస్వరూపియే బాధ్యత నివ్వ నిరాకరించటంవల్ల నైపుణ్యం పెరుగుతుంది. ప్రతిష్టంభన స్థిరమైపోతుంది ప్రతిష్టంభనను పదికాలాలపాటు వుంచదలచుకుంటే ఇంతకన్న వేరుమార్గంలేదు

అధికారం ప్రజలపరం చేయలేదు

ఇప్పుడు మనకువచ్చిన చిక్కేమంటే రాజ్యాంగాన్ని అధికారాన్ని నిజంగా గాని పూర్తిగా గాని ప్రభుత్వంవారు ఇంతవరకువచ్చిన ఏ సంస్కరణలలోనూ ప్రజలపరం చెయ్యలేదు. భారతదేశాన్ని స్వపరిపాలనాపథాన పెడతామని ఇదివరకే చెప్పివున్నామని 1919 చట్టం కీకిక రెబుతోంది గాని అదివరకూ ఆయుర్కట్ట ఎప్పుడూ చెప్పివపాపాన పోలేదు కాని మన స్వపరిపాలన కెంతవుండాలో అదంతా నిర్ణయించే అధికారం పార్లమెంటు చేతుల్లో నేవుంచుకున్నారు. 1935 వచ్చట్టం వచ్చి 1919 లోవుండే సందేహాస్పదమైన ఆశారేఖనుకూడా తుడిచి పెట్టింది. రాజ్యాంగ పురోగమనం 100 ఏళ్లనాటి స్థితికి విరోగమనం అయింది. ఆ చట్టం గూడా ఇప్పుడు భూస్థాపితమే అయింది దాన్ని పైకి తియ్యవలేదు

ప్రజాప్రభుత్వ స్వరూపం

మనకు ప్రజాస్వామ్యం కావాలన్నంతవరకూ అంతా అంగీకరించారనుకుందాం. పార్లమెంటరీ ప్రభుత్వం అనండి, పార్టీ ప్రభుత్వం అనండి, ప్రాతిభ్య ప్రభుత్వం అనండి ఏ పేరుతో పిలచినా ఫరవాలేదు. అది అమెరికాలోవలె ప్రెసిడెంటు పద్ధతిన వుండవలెనా, పార్లమెంటరీ (బ్రిటిష్) పద్ధతిన వుండవలెనా అని మనం నిర్ణయించుకోవాలి మనం పార్లమెంటరీ ప్రజాస్వామ్యమంటే ఇంతవరకూ ఏమో తెలుసుకోలేదు. ఇప్పుడిప్పుడే అర్థం చేసుకోవాలని చూస్తున్నాం. ప్రజాశేయాల, ప్రజాప్రతినిధుల చెప్పచేతల్లో వుండి నడచుకొనే కార్యవర్గ పాలనమండాం. బాధ్యతాయుత పరిపాలన వుండాలంటే మందుగ కొన్ని పనులు చెయ్యాలి. కార్యవర్గాధికారాలను సరిగ్గా నిర్వచించి నిర్మించాలి. శాసనసభను, దాని అధికారాలను ప్రజాసమ్మతంగా ఏర్పరచాలి. శాసనసభలో దేశంలోని అన్ని తరహాల వర్గాలకు ప్రాతినిధ్యం వుండాలి. రాజప్రతినిధి, గవర్నర్ స్థితి నామమాత్రమై పోవాలి. బ్రిటిషు వుద్యోగులు మనకు దాసులై మెలగాలిగాని యజమానులుగా వుండరాదు. నిజమైన కార్యవర్గసంస్థకు, నామమాత్రమైన రాజప్రతినిధి హోదాకు వ్యత్యాసం బాగా తెల్లంగావాలి. తర్వాత ఆ కార్యవర్గం ప్రజాప్రతినిధిసభకు బాధ్యతవహించి వారి చెప్పచేతలప్రకారం నడవాలి. కాంగ్రెసు మంత్రుల బాధ్యత నిచ్చామన్నారుగాని నిజమైన పాలకులుగ జేశారా? బాధ్యతను అంటగట్టారుగాని నిజమైన అధికారాన్ని ఇవ్వలేదు. మన రాజ్యాంగాన్ని మనం నిర్మించుకునే అధికారం ఇప్పటికి మనకు లేదు. పార్లమెంటుకు ఆ అధికారం పోవాలి. మనకురావాలి. రాజకీయ కార్యవర్గం మారుతూండినా, వారు ప్రవీణులు గాకపోయినా వ్యవహార కార్యకర్గం అనుభవం కలిగిందిగానూ, ప్రవీణంగానూ వుండాలి. వుద్యోగులు మంత్రులకు సలహా నివ్వవచ్చుగాని మంత్రుల ఆజ్ఞలను కాదనరాదు.

మదరాసు రేడియో

19-4-1944 బుధవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; సా॥ 5-30 షేక్ చిన్న పీరూ సాహెబ (నాగస్వరం) మ॥ 1-0 వనమాలి అప్పారావు 1-40, 3-0 రికార్డులు. మ॥ 2-10 సి, వి. రాధా జయలక్ష్మి 2-30 యస్. కృష్ణమూర్తి. సా॥ 6-40 రికార్డులు. 7-10 వనమాలి అప్పారావు. 7-45 తెనుగు సుదీకారపుసొంపు లాలిపాటలు (తెలుగు ప్రసంగం) 8-0 ఏ. ఆర్. సుందరం. రా॥ 10-0 రజనీకాంతరావు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 6-40 సుభద్రాపరిణయం (తెలుగు హరికథ) 7-10; గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

20-4-1944 గురువారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; టి. వి. జయరామనాయుడు (ఫిడేలు) మ॥1-0 టి. ఆర్. పాపా (ఫిడేలు) మ॥ 1-40, 3-0 రికార్డులు. 2-10, సా॥ 4-30 జానమ్మ దేవిడ్ 2-30 భద్రాచల రామదాస్ సద్యాలు (ప్రయోగ నరసింహశాస్త్రి) 5-30 తెరుకత్తూరు శామ. 7-0 టి, వి రత్నం. 8-0 కివలూరు మీనాక్షి సుందరంపిళ్ళై. 8-45 తెరుకత్తూరు శామ. రా॥ 10-0 టి. వి. రత్నం.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులో వార్తలు. సా॥ 7-0 బ్రిటిష్ ఆదర్శం అధిక వృషి (తెలుగు ప్రసంగం) 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

ఇండియా బడ్జెటు తగ్గింపులు

ప్రభుత్వనిర్ణయములు

న్యూఢిల్లీ, ఏప్రిలు 16:

భారతదేశ ఖజానా బడ్జెటులోగానించిన తగ్గింపులలో కొన్నిటిని అంగీకరించిన ప్రభుత్వమువారి రుజువులు ప్రకటించిరి. రు 10 కోట్లకే రైల్వే రిజర్వునకు జమకట్టుటకు ప్రత్యేకింపవలెనని ప్రభుత్వ సభ్యులు గానుండిన సూచనను కాపనభవారు నిరాకరించిరి అటులనే ప్రభుత్వ కార్యవర్గశాఖ అంచనాలలో 2,34,959 ని, దేశీయాంగశాఖలో రు 100 లను, ఆర్థికశాఖలో రు 1 ని తగ్గించిరి. ఇకనాగా 1943-44 సం॥ కన్సిలిడేటెడ్ డిమాండులలో ఇన్‌ఫర్మేషన్ బ్రాడ్‌కాస్టింగు శాఖలకు రు 185 వేలను నిరాకరించిరి.

వీనిలో ప్రభుత్వ కార్యవర్గమునకును బ్రాడ్ కాస్టింగు శాఖకును సూచింపబడిన అంచనాలు, తన పరిపాలనా బాధ్యతల నిర్వహించుటకు చాల ముఖ్యమైన గవర్నరు జనరలు భావించుచున్నాడు. అందుచే వానిని పునరుద్ధరించెను. మిగిలిన తగ్గింపులను గవర్నరు జనరలు అంగీకరించెను. రైల్వే అంచనాలకు తగ్గింపు అంగీకరింపబడెను గనుక రైల్వే ఆదాయమునందు అంచనా వేయబడిన ఆదాయములో రు 10 కోట్లు తగ్గును. అటులనే వ్యయము-అనగా సదరు మొత్తమును రైల్వే రిజర్వునకు చేర్చు సూచనగూడ రద్దగును. దీని వలన, ప్రభుత్వమువారు రచించనావేసిన "లోటు" మాత్రము ఏమాత్రమును మారదు.

మదరాసు ధరలు

మదరాసు, ఏప్రిల్ 18:—

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సుపోర్టు గిడ్డంగులు) క్రొత్తరకం పెషినవ్వు డిలివరీ ఆపీసుమెం 71-8-0: 73-0-0 వేరుసెనగ మూలె (ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది) 1 కి చెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ పేల్‌టాక్సులో వహా 168-0-0 169-0-0 పెంకాయ మూలె 38 పౌనుగల దబ్బా 1 కి 17-14-9 కొబ్బరి కాయలు (పిలోను రకం) 1100 కి 130-0-0: 150-0-0: రెండో రకం కొరడాచేరి 95-0-0: 105-0-0: ఆముదము (బిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది 1 వ రకం 206-0-0:

పత్తి: కాన్పూరు 48-3-3. 49-8-3.

బంగారు, వెండి: వరసను 1-కి (డోలరదర) 51-14-0: వరసను 1 కి (ఎల్లరదర) 52-0-0 పెట్టా బంగారు తులం 75-4-0: గోల్డు మోహరు 1 కి 74-12-0: పీవు వెండి తులము 100 కి (రెడి) 137-8-0: తులంవెండి 1 కి 1-6-3.

లోహపు మార్కెటు: ఇనుము కమ్మిచీలలు 1" రు. 1-4-0: 2" నుండి 3" పౌను 1 కి 1-0-0 3" నుండి 6" పౌను 1-0-0: ఇనుము కొయ్యమర చీలలు పిరింగు 1 కి 2-12-0: 4-8-0 చేతి పంపులు నెం.2 34-0-0 ఇంగ్లీషు. చేతిపంపులు ఇండియను రకము 26-0-0: గొట్టమూతల పంపులు 1¼" 1½" 12-0-0. కూలాయిల ఇత్తడి మూతలు ½" 2-0-0. కూలాయిల ఇత్తడిమూతలు ¾" 2-12-0 యం. యస్. ఉక్కు తదరపు పట్టెలు (హంగ్రెడ్ పౌనుటు) 25-0-0. 48-0-0: ఉక్కు యిరుసు కడ్డీలు 60-0-0. ఎం. ఎస్. రౌండు రేకులు ¾" 25-0-0. ⅞" 20 నుండి 25 ⅞" 20 నుండి 25: ఉక్కు రేకులు 4" × 2" × 2" 13 రేకులకట్ట 50-0-0: మలాము రేకు 26 బి. డబ్ల్యు. జి. 60-0-0. 24 బి. డబ్ల్యు. జి 45-0-0. 22 బి. డబ్ల్యు. జి. 55-0-0: మలాము తీగెలు 16 నుండి 18 వరకు 200-0-0. మలాము తీగెలు 20 నుండి 22 వరకు 300-0-0. 350-0-0: యం. యస్. అర్ధగడియములు మరణ 1 పౌ ¾" 1-4-0. ¾" పైగ 1-0-0: ఇత్తడి. గుండ్రని కడ్డీలు ¾" నుండి ¾" 2-13-0 యస్. బి. ¾" పైగా 2-14-0.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, ఏప్రిల్ 17:—

న్యూయార్కు ప్రత్తి: మే 21.05/21.06 జూలై 20 68/20 68: ఆక్టోబరు 20 03: 20.03 డిసెంబరు 19.82/19.82 జనవరి 19.74 / 19.74 మార్చి 19 59 / 19.59 మిడ్లింగ్ హోదా 21.74

నూలు (గరిష్టధర)	21-11
(కనిష్టధర)	21-04

మేనెల వాయిదా ధరలు

నేత ప్రారంభం నెం	21.07
నిన్న	21 03
నేటి ముగింపు నెం	21.05
ఇతరు	21.08

బొంబాయి బులియన్ ధరలు

బొంబాయి, ఏప్రిల్ 18:

వెండి హాజరు	137-8-0
,, సెటిల్మెంటు వాయిదా	185-0-0
బంగారు హాజరు	74-4-0
,, సెటిల్మెంటు వాయిదా	74-4-0
సరసను	51-2-0

బొంబాయి ప్రత్తిమార్కెటు

బొంబాయి ప్రత్తిబజారు నేడు మూసివేయబడెను.

తిరుమలై తిరుపతి దేవస్థానము, తిరుపతి.

తిరుపతినుంచి తిరుమలై శ్రీ వెంకటేశ్వర ఘాటురోడ్డుపైని యాత్రికుల బళ్లరాకపోకలకు సంబంధించిన తిరుపతి దేవస్థానం కమీషనరుగారి ప్రకటన

1 ఘాటురోడ్డుపైన రాత్రులు రాకపోకలు నిషేధింపబడినవి

2 ఘాటురోడ్డుపై తిరుపతినుంచి 8 వ మైలువద్ద ఒక టోల్ గేటు తెరవబడినది. సదరు టోల్ గేటును దాటిపోవు బండ్లన్నియు యీ నోటిఫికేషను ఇగువ తెల్పిన చేట్ల ప్రకారం టోల్ రుసుము చెల్లించవలెను. టోల్ రుసుమును చెల్లింప తిరస్కరించిన బళ్లను తోలువారిని తమ బళ్లను టోల్ గేటుపైన తోలుకుపోనివ్వరు.

3 టాక్సీలను నడుపువారు, తిరుమలై తిరుపతి దేవస్థానం కమీషనరుగారివద్ద ప్రస్తుతానికి, నెలకు టాక్సీకి రూ. 150/-లు అనురాలా నూట ఏబదిరూపాయిలు చెల్లించి లైసెన్సు పొందవలెను. సదరు బండి, టాక్సీగా నడుపుటకు అనుమతించుచు, తత్సంబంధమైన ప్రభుత్వ ఉద్యోగులనుంచి ఒక అనుమతిపత్రమును కమీషనరుగారికి చూపినానే యీ లైసెన్సు యివ్వబడును. లైసెన్సురుసుము, టోల్ రుసుములు కాకుండానే చెల్లించవలెను.

టోల్ గేట్ రుసుములు

బళ్లు	రేటు
1. బస్సు, డ్రైవరు మినహా 10 సీట్లకు మించగలది	రానుపోను ఒక్కట్రిప్పుకు రు 2-8-0. రోజుకు, సూర్యోదయమునుంచి సూర్యోదయంవరకు రు 6/-లకన్న ఎక్కువ గానుండరాదు
2. బస్సు, డ్రైవరు మినహా 6 మొదలు 10 సీట్లవరకు గలది	,, రు 2-0-0 ,, రు 4/- ,,
3. 5 సీట్లవరకుగల కారు	,, రు 1-8-0 ,, రు 3/- ,,
4. రెండెడ్ల బండి	,, రు 0-8-0 ,, ఒక్కరోజుకు ,,
5. సైకిలు	,, రు 0-4-0 ,, ,, ,,
6. మోటారు సైకిలు	,, రు 0-12-0 ,, ,, ,,
7. గుఱ్ఱపుబండి	,, రు 0-8-0 ,, ,, ,,
8 ఒంటెద్దుబండి	,, రు 0-6-0 ,, ,, ,,

(తిరుపతి 14-4-44)

బి. వి. శ్రీహరిరావునాయుడు,
కమీషనరు.

శ్రేష్ఠమైన ఈ గడియారముల బరీదు మిగతావాటికంటె కొంచెము ఎక్కువ. కాని అన్నివిధముల వీటి అధిక్యతను గమనించిన 'ఇంటర్‌నేషనల్' మోడల్సుపై వ్యయపఱచిన డబ్బు సద్వినియోగమైన పెట్టుబడి యనుట కెట్టి సందేహములేదు.

ఇంటర్‌నేషనల్

International

FAVRE-LEUBA

ఫేవర్ లెబా అండ్ కో॥ లి॥
బొంబాయి - సలహాదారు

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగావర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును నమస్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు పేరుబడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

ఇండియన్ బ్యాంక్, లిమిటెడ్.

సీజన్ డిపాజిట్లు

రు. 10,000 అంతకు పైబడిన మొత్తములు యిప్పుడు దిగువ తెలిపిన వడ్డీరేటుకు తీసికొనబడును.

3	నెలలకు సం॥ నకు	2%
4	,, ,,	2¼%
5	,, ,,	2½%

అటువంటి డిపాజిట్లు 1944 సెప్టెంబరు 15-వ తేదీ తరువాతనుండి అనుమతింపబడవు.

ఎస్. గోపాలయ్యర్,
శెక్రటరి.

చరకాశ్రమం

92, అగ్రహారం : : గుంటూరు

నమ్మకమైన గుణవంతములైన సమస్త ఆయుర్వేద ఔషధములు దొరకును.

* అన్నిచోట్ల ఏజంట్లు కావలయును. *



Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7 Thambu Chetty Street, G.T, Madras.